# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
25-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 23

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

### గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం

### ఉద్యమ కలను సాకారం చేసిన కెసిఆర్

### ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్




**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో

## ప్రపంచానికి మోడల్‌గా
# తెలంగాణను చూపుతాం

**'భారత్ సమ్మిట్%-%2025' నిర్వహణపై మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించిసదస్సులో ప్రత్యేకంగా వివరిస్తామని వెల్లడి**

**మంత్రి ఉత్తమ్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ తదితరులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష**



హైదరాబాద్: తెలంగాణను ప్రపంచానికి ఒక మోడల్‌గా చూపేందుకు రెండు రోజుల భారత్ సమ్మిట్%-%2025 అంతర్జాతీయ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఓ గొప్ప కార్యక్రమంగా నిర్వహించనుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

మిగతా 2,లో

## గ్రామాలు స్వయం ప్రతిపత్తి సాధించాలి

గాంధీ మహాత్ముడి ఆశయం కూడా అదే 9,లో

పంచాయితీ నిధులు వాటికే ఖర్చు చేస్తున్నాం

జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవంలో డిప్యూటి సిఎం పవన్

అమరావతి, **(క్రైమ్ మిర్రర్):** గ్రామాలు స్వయం ప్రతిపత్తి గల వ్యవస్థలుగా ఏర్పడాలని గాంధీజీ చెప్పేవారని, తాను నగరాల్లో ఉన్నా.. పల్లెల్లో ఉండాలనే కోరిక ఉండేదని డిప్యూటీ సీఎం, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.



## ముష్కర మూకలను మట్టిలో
# కలిపేస్తాం: ప్రధాని మోదీ

**ఉగ్రవాదులను, వారికి మద్దతిస్తున్న వారిని కలలో కూడా ఊహించలేని విధంగా శిక్షిస్తాం**

**ఎక్కడ దాక్కున్నా సరే వెతికి మరీ పట్టుకొస్తాం**

**ఉగ్రవాద శేషాన్ని సమూలంగా అంతం చేసే సమయం వచ్చింది**

**ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరికలు**

**పట్నా,(క్రైమ్ మిర్రర్):** ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లిచుకోక తప్పదన్నారు.

- మిగతా 2వ పేజీలో

## రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ

**కాశ్మీర్ దాగి ఘటన పరిణామాలపై చర్చ**

**రెడ్ ఫైల్‌తో వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి**

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో

## వేగవంతమైన సేవలకు
# ఏఐ వినియోగం



**స్మార్ట్ పాలనకు '4. ఓ'లో అధిక ప్రాధాన్యం**

**పాత పాలన పంథాను మార్చుకోవాలి**

**గతంలోని పద్ధతులకు**

**నూతన సాంకేతికత జోడించాలి**

**ఆ దిశగా ప్రజాసేవకు సిద్ధం కావాలి**

**రాష్ట్రంలో త్వరలోనే భారీ డేటా లేక్**

**శాఖాధిపతులకు ఏఐ వర్క్‌షాప్**

**ప్రారంభంలో సీఎం చంద్రబాబు**

అమరావతి: ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడానికి కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను వినియోగించినా, పాలనలో మానవీయ కోణం అత్యంత ముఖ్యమని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్ పాలనను ప్రజలకు అందించాలని చెప్పారు.

2లో



2లో

## అందుకే మేడిగడ్డ బరాజ్ కుంగింది

సికెంట్ పైల్స్ నిర్మాణంలో లోపంతోనే బుంగలు ఏర్పడి బరాజ్ కుంగింది

మరెన్నో బుంగలు ఏర్పడి ఉండొచ్చు.. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగొచ్చు

సైట్ పరిశోధనలు, డిజైన్లు, నిర్మాణం, పర్యవేక్షణ అంతా లోపభూయిష్టం

అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం ఇదే తరహాలో లోపాలు

3 బరాజ్‌లపై అధ్యయనం చేయాలి

ఎన్డీఎస్ఏ తుది నివేదికలో స్పష్టీకరణ

# గగనతలం మూసివేసిన పాక్...

ప్రయాణికులను అప్రమత్తం చేసిన ఎయిరిండియా, ఇండిగో

పహల్గామ్ ఉగ్రదాడితో భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు

పాక్ పై పలు కఠిన చర్యలు ప్రకటించిన భారత్

అదే రీతిలో స్పందించిన పాక్

భారత విమానాలకు తమ గగనతలం మూసివేస్తున్నట్టు ప్రకటన

విమాన సర్వీసులపై ప్రభావం

2లో



విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించడం తెలిసిందే. ఈ అనూహ్య పరిణామంతో పలు అంతర్జాతీయ విమాన సర్వీసుల రాకపోకలకు అంతరాయం ఏర్పడవచ్చని ప్రముఖ విమానయాన సంస్థలు ఇండిగో, ఎయిరిండియా తమ ప్రయాణికులను అప్రమత్తం చేశాయి. విమానాలను ప్రత్యామ్నాయ, సుదీర్ఘ మార్గాల్లో మళ్లించాల్సి వస్తుందని, దీనివల్ల ప్రయాణ సమయం పెరిగే అవకాశం ఉందని ఆ సంస్థలు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలిపాయి.

- మిగతా 2వ పేజీలో

# పదేళ్ల బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷–లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు– మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ–ఆర్ నేటి దుస్థితిని వివరించారు. చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.

## ముష్కర మూకలను మట్టిలో

# కలిపేస్తాం: ప్రధాని మోదీ

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు–చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ– పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు– దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు– ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను

ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

# రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ



అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్వ సైన్యాధ్యక్షుడు అయిన రాష్ట్రపతిని కలవడంతో ఏదో పెద్దగా జరగబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. పాకిస్తాన్‌పై ఏదైనా సైనిక చర్య ఉంటుందా..? మరేదైనా చర్య తీసుకుంటారా..? అని అంతా ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు– తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు– సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ– దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

# గగనతలం మూసివేసిన పాక్...

(మొదటి పేజీ తరువాయి)



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పౌరులు, పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న దౌత్యపరమైన చర్యలకు ప్రతిగా పాకిస్తాన్ గగనతల మూసివేత నిర్ణయం తీసుకుంది. వీసాల జారీని నిలిపివేయడం, సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం వంటి చర్యలను భారత్ ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ తమ గగనతలాన్ని భారత విమానాలకు పూర్తిగా నిషేధించింది.ఎయిరిండియా విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఉత్తర అమెరికా, యూరప్, మధ్యప్రాచ్య దేశాలకు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే కొన్ని విమానాలపై ఈ ప్రభావం పడనుంది. ఇండిగో కూడా ఇదే విధమైన ప్రకటన విడుదల చేసింది. ప్రయాణికులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, ఎయిర్‌పోర్టుకు బయలుదేరే ముందు తమ విమాన ప్రయాణ సమయాలను, షెడ్యూళ్లను తప్పనిసరిగా సరిచూసుకోవాలని రెండు సంస్థలూ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశాయి.మంగళవారం పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో పౌరులు, పర్యాటకులు సహా 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. గత కొన్నేళ్లలో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన దాడి ఇదే. 2019 పుల్వామా దాడి తర్వాత దేశంలో ఇదే అతిపెద్ద ఉగ్రఘటన. ఈ దాడిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. దాడి జరిగిన సమయంలో సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ఆయన, వెంటనే భారత్‌కు తిరిగి వచ్చి, ఉగ్రవాదులను, వారి వెనుక ఉన్న శక్తులను వదిలిపెట్టేది లేదని, గుర్తించి శిక్షిస్తామని గట్టిగా హెచ్చరించారు. బీహార్‌లోని మధుబని సభలో ఆయన హిందీ నుంచి ఆంగ్లానికి మారి చేసిన హెచ్చరిక, అంతర్జాతీయ సమాజానికి భారత్ ఇస్తున్న స్పష్టమైన సంకేతంగా విశ్లేషకులు భావించారు.అంతకుముందు, ప్రధాని సౌదీ నుంచి తిరిగి వస్తున్నప్పుడు ఆయన విమానం పాకిస్తాన్ గగనతలం మీదుగా కాకుండా, పక్క నుంచి రావడం గమనార్హం. పాకిస్తాన్ నుంచి ముప్పు పొంచి ఉందని భారత భద్రతా సంస్థలు ముందుగానే పసిగట్టి, ప్రధాని భద్రత దృష్ట్యా విమాన మార్గాన్ని మార్చినట్లు అర్థమవుతోంది.

# అందుకే మేడిగడ్డ బరాజ్ కుంగింది

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ నిర్మాణంలో నాణ్యత పర్యవేక్షణ కొరవడటంతోనే 7వ బ్లాక్ కుంగిపోయిందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ తేల్చింది. బరాజ్ పునాదుల(ర్యాఫ్ట్) కింద సికెంట్ పైల్స్‌ను నీళ్లను నిలువరించేలా నిర్మించడంలో విఫలమైనట్టు నిర్ధారించింది. దీంతో ఇసుక భారీగా కొట్టుకుపోయి పునాదుల కింద పెద్దపరిమాణంలో బుంగలు ఏర్పడ్డాయని నిర్ధారించింది. బరాజ్‌కి ఎగువన 20%–%21 పియర్ల మధ్య ఏర్పడిన భారీ గుంత, 17వ పియర్‌కి దిగువన ఏర్పడిన గుంతలే దీనికి సంకేతమని స్పష్టం చేసింది. సికెంట్ పైల్స్(కటాఫ్ వాల్స్) విఫలం కావడంతోనే మేడిగడ్డ బరాజ్ కుంగిందని పేర్కొంది. బరాజ్‌లో ఇలాంటి బుంగలు మరిన్ని ఉండటానికి ఆస్కారముందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగవచ్చని హెచ్చరించింది. అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల సికెంట్ పైల్స్ నిర్మాణంలో సైతం ఇదే తరహా వైఫల్యాలున్నట్టు గుర్తించింది.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల వైఫల్యాలపై సుదీర్ఘ అధ్యయనం అనంతరం కమిటీ రూపొందించిన తుది నివేదికలో ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మేడిగడ్డ బరాజ్ డిజైన్లు, నిర్మాణాన్ని పరీక్షించాక ఎన్నో లోపాలను గుర్తించినట్టు కమిటీ తెలిపింది. నిర్మాణానికి ముందు నిర్వహించిన సైట్ పరిశోధనలు, మోడల్ స్టడీస్, హైడ్రాలిక్, స్ట్రక్చరల్ అండ్ జియోటెక్నికల్ డిజైన్, నిర్మాణం, నాణ్యత పర్యవేక్షణ, నిర్వహణ, పర్యవేక్షణతోపాటు బరాజ్ రక్షణకి సంబంధించిన అంశాల్లో లోపాలున్నట్టు నిర్ధారించింది. నిర్మాణ లోపాలకు తోడుగా బరాజ్ కింద బుంగలు ఏర్పడి ఇసుక కొట్టుకుపోవడం, దిగువ ప్రాంతంలోని అప్రాన్ సీసీ బ్లాకులు కొట్టుకుపోవడంతో 7వ బ్లాక్ కుంగిపోయి బరాజ్ పూర్తిగా నిరుపయోగంగా మారిందని కమిటీ స్పష్టం చేసింది. బరాజ్‌లోని ఇతర బ్లాకుల్లో సైతం ఇలాంటి లోపాలే ఉండవచ్చని అంచనా వేసింది. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లు, నిర్మాణంలో లోపాలుండటం, సమస్యలు ఉత్పన్నం కావడంతో అవి కూడా దుర్బల స్థితిలో ఉన్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో మూడు బరాజ్‌లపై అన్ని కోణాల్లో సమగ్ర అధ్యయనం జరపాలని సిఫారసు చేసింది. బరాజ్‌లపై జరిపే పరీక్షలు, పరిశోధనల ఆధారంగా వాటి పునరుద్ధరణకు ప్రణాళికలు, డిజైన్లను రూపొందించి అమలు చేయాలని కోరింది.

## వేగవంతమైన సేవలకు

# ఏఐ వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

స్మార్ట్ పాలనకు '4.ఓ'లో అత్యంత ప్రా?ధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో గురువారం ప్రభుత్వశాఖాధిపతుల కోసం ఏర్పాటు చేసిన రెండు రోజుల ఏఐ వర్క్‌షాపును సీఎం చంద్రబాబు ప్రారంభించారు. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్" అంశంపై జరిగిన వర్క్‌షాపలో అధికారులకు పలు సూచనలు చేస్తూ సీఎం ప్రసంగించారు. పాలనలో ఏఐకు అధిక ప్రాధాన్యం ఇస్తూనే మానవీయ కోణంలో ప్రజలకు సేవలందిస్తామని, సంక్షేమాన్ని అమలు చేస్తామని సీఎం చెప్పారు. ఏఐ ఆధారిత స్మార్ట్ పాలనా వ్యవస్థ వల్ల రియల్ టైమ్‌లో వేగవంతమైన సేవలు అందుతాయని తెలిపారు.పాత పరిపాలనా విధానాలకు నూతన సాంకేతిక నైపుణ్యాలను జోడిస్తామన్నారు. అధికారులు ఈ దిశలో ప్రజా సేవలకు సిద్ధం కావాలని సీఎం పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో త్వరలోనే భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖను ఆదేశించారు. టెక్నాలజీలో వచ్చిన మార్పులను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఒకప్పుడు ఇంటర్నెట్ కనెక్షన్ కోసం ఎదురు చూసేవారమని, 2 ఎంబీపీఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ సేవలు దొరకడమే గగనమయ్యేదని గత రోజులను గుర్తుచేశారు. ఆ దశ నుంచి వేగవంతమైన ఇంటర్నెట్ సేవలతో కూడిన పాలన అందించే స్థాయికి ఎదిగామని చెప్పారు. ఇప్పుడు డేటా ఆధారిత పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ముప్పయి ఏళ్ల క్రితం చేసిన ప్రయత్నంతో నేడు టెక్నాలజీలో ఏపీ కీలకంగా ముందుందని అన్నారు. ఒకప్పుడు ఇస్రో ఉపగ్రహ ప్రయోగాలను ఆశ్చర్యంగా చూశామని, ఇప్పుడు మన స్టార్టప్‌లు రూ. 30 కోట్లతో ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయని చంద్రబాబు చెప్పారు. దీంతో .. ప్రపంచం మనవైపు గర్వంగా చూస్తోందని చెప్పారు.

# ప్రపంచానికి మోడల్‌గా తెలంగాణను చూపుతాం

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా శుక్ర, శనివారాల్లో సదస్సును నిర్వహించనున్న నేపథ్యంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి భట్టి గురువారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలైన అహింస, సత్యం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి అంశాలపై చర్చించేందుకు సుమారు 100 దేశాలకు చెందిన ప్రభుత్వాధినేతలు, ఎంపీలు, జాతీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలు, థింక్ ట్యాంకర్స్ మొత్తంగా 450 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అమెరికా, రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్న వేళ భారత్ ఎటువైపు మొగ్గు చూపకుండా అలీన విధానాన్ని ఎంచుకొని ముందుకెళ్లిందని భట్టి గుర్తుచేశారు. దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా కాంగ్రెస్ నిలబడిందని.. అలీన విధానాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ముందుకు తీసుకువెళ్లాయని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ దేశాల ప్రతినిధులను వివిధ అంశాలపై చర్చించేందుకు ఆహ్వానించిందని వివరించారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధి, వనరులు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించేందుకు ప్రత్యేక స్లాట్ కేటాయించామని తెలిపారు. ప్రపంచ పటంలో హైదరాబాద్‌ను నిలిపేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి ప్రతినిధులు రానుండటం తెలంగాణకు గర్వకారణమన్నారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణ అభివృద్ధిని, ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని ప్రపంచానికి తెలియజేస్తామన్నారు. అనంతరం భారత్ సమ్మిట్ ఏర్పాట్లను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ తదితరులు సమీక్షించారు.

**డెలివరింగ్ గ్లోబల్ జస్టిస్ ఇతివృత్తంతో..**

భారత జాతీయ కాంగ్రెస్ 140వ వార్షికోత్సవం, అలీనోద్యమానికి ఆధారమైన 1955 నాటి బండుంగ్ సదస్సు జరిగి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డెలివరింగ్ గ్లోబల్ జస్టిస్ ఇతివృత్తంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సదస్సు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'న్యాయ్'ఆలోచన ఆధారంగా ఇది రూపొందింది. భారతీయ విలువలతో కూడిన న్యాయమైన, ఉదారవాద ప్రపంచ వ్యవస్థను నిర్మించే లక్ష్యంతో సదస్సు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు తొలిరోజు సదస్సులో స్వాగతోపన్యాసం చేయనుండగా రాహుల్ గాన్ధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రసంగాలు చేయనున్నారు. అనంతరం 'హైదరాబాద్ డిక్లరేషన్'ను ప్రకటిస్తారు.



# కశ్మీర్ ప్రజలకు వాళ్లు తిండి లేకుండా చేశారు: బీఆర్ఎస్ నేత వినోద్ కుమార్ ఆగ్రహం

**ఫిబ్రవరి నుంచి జులై వరకు కశ్మీరీలకు ధనార్జనకు అవకాశం ఉంటుందని వెల్లడి**

**దాడి కారణంగా పర్యాటకులు వెళ్లలేని పరిస్థితి నెలకొందన్న వినోద్ కుమార్**

**పర్యాటక రంగంపై వేలాది కుటుంబాలు బ్రతుకుతున్నాయని వ్యాఖ్య**



కశ్మీర్ ప్రజలకు ఇది అత్యంత కీలకమైన సమయమని, ధనార్జనకు ఈ సీజనే అనుకూలమని బీఆర్ఎస్ సీనియర్ నేత వినోద్ కుమార్ పేర్కొన్నారు. కశ్మీర్‌లో శీతాకాలం మొత్తం ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంటుందని ఆయన అన్నారు. ఫిబ్రవరి చివరి నుంచి జులై వరకు పర్యాటక రంగం ద్వారా మాత్రమే కశ్మీరీలు డబ్బు సంపాదించగలరని తెలిపారు.ప్రస్తుతం ఉగ్రవాదులు చేసిన దాడి కారణంగా పర్యాటకులు జమ్ముకశ్మీర్?కు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. పర్యాటకులు రాకపోతే కశ్మీరీ ప్రజలకు జీవనోపాధి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. కశ్మీర్‌లో వేలాది సామాన్య కుటుంబాలు పర్యాటక రంగంపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. ఇప్పుడు తిండి లేకుండా చేశారని మండిపడ్డారు.ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులు కశ్మీర్‌కు వస్తారని, ఇలాంటి దాడుల వల్ల వివిధ దేశాల నుంచి వచ్చే పర్యాటకులు తగ్గిపోతారని, తద్వారా కశ్మీరీ ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.

## గోదావరి -బనకచర్లను ఆపండి

**నదీయాజమాన్య బోర్డులకు ఇఎన్‌సి లేఖ**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ లేఖ రాసింది. గోదావరి - బనకచర్ల లింక్ విషయంలో ఏపీ ముందుకెళ్లకుండా చూడాలని లేఖలో పేర్కొంది. ఎలాంటి అనుమతుల్లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని గతంలో తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపామని ఈఎన్సీ వెల్లడించింది. పనులు విభజన చట్టం, -ట్రైబ్యునల్ అవార్డులకు విరుద్ధమని... తెలంగాణకు నష్టం జరుగుతుందన్న ఈఎన్సీ తెలిపింది. ఈ నెల ఏడో తేదీన జరిగిన జీఆర్ఎంబీ సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించామంది. ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆ రోజు జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారని తెలిపింది. కానీ, మరుసటి రోజే గోదావరి - బనకచర్ల లింక్ కోసం ఏపీ ప్రభుత్వం జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఈఎన్సీ పేర్కొంది. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి ఏపీని నిలువరించాలి. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలపై ఇందుకు సంబంధించిన ఎలాంటి టెండర్ల ప్రక్రియ చేపట్టవద్దు. కృష్ణా జలాలకు సంబంధించి -ట్రైబ్యునల్ లో వాదనలు జరుగుతుండగా... జలాల మళ్లింపు కోసం ఉత్తర్వులు ఇవ్వరాదు. ఏపీ జారీ చేసిన జలహారతి కార్పొరేషన్ ఉత్తర్వులను నిలిపివేసేలా చూడాలని తెలంగాణ ఈఎన్సీ లేఖలో స్పష్టం చేసింది.

## తెలంగాణలో ముదురుతున్న ఎండలు

**సాధారణం కంటే పెరగనున్న ఉష్ణోగ్రతలు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా ఉండే వీలుందని వెల్లడించింది. ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంది. చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది. ఉత్తర, దక్షిణ ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

## సరిహద్దుల్లో భారత జవాన్‌ను బంధించిన పాక్

**తక్షణమే విడుదల చేయాలని భారత్ డిమాండ్**

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** పహల్గాం ఉగ్రదాడి ఘటనతో భారత్-పాక్ మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. భారత జవానును పాకిస్తాన్ బందీగా చేసుకుంది. భారత్, పాక్ సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ జవాన్‌ను పాక్ బంధించింది. తమ భూభాగంలోకి ప్రవేశించాడని పాక్ ఆరోపించింది. బీఎస్ఎఫ్ కానిస్టేబుల్‌ను అక్రమంగా బంధించడంపై భారత్ మండిపడింది. బుధవారం ఫిరోజ్‌పూర్ బోర్డర్ దగ్గర 182వ బెటాలియన్‌కు చెందిన బీఎస్ఎఫ్ కానిస్టేబుల్ పీకే సింగ్ ప్రమాదవశాత్తూ బోర్డర్ దాటాడు. పాకిస్తాన్ రేంజర్లు బీఎస్ఎఫ్ జవాన్ పీకే సింగ్ ను బంధించారు. ఆ సమయంలో పీకే సింగ్ బీఎస్ఎఫ్ యూనిఫాం ధరించి సర్వీస్ రైఫిల్‌తో ఉన్నారు. సరిహద్దు అవతల పొలం పనులు చేసుకుంటు-న్న రైతులకు తోడుగా ఉన్న పీకే సింగ్ ఒక చెట్టు కింద నీడలో కూర్చుని ఉండగా పాక్ రేంజర్లు ఆయనను బంధించారు. పీకే సింగ్ నిర్బంధంపై సరిహద్దులోని భద్రతా దళాల మధ్య సమావేశం కొనసాగుతోంది. బీఎస్ఎఫ్ జవానును తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని భారత్ స్పష్టం చేసింది. పహల్గాం ఘటన తర్వాత జరిగిన పరిణామాలతో భారత జవాను నిర్బంధం చర్చనీయాంశమైంది. ఏప్రిల్ 23న సాయంత్రం జవానును పాక్ నిర్బంధించింది.

## చంచల్‌గూడా జైలుకు అఘోరీ శ్రీనివాస్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అఘోరీ శ్రీనివాస్‌ను మహిళా జైలుకు తరలించారు. ఉమెన్ ట్రాన్స్ జెండర్ కావడంతో చంచల్ గూడ మహిళా జైలుకు పోలీసులు తరలించారు. యూపీలో అరెస్ట్ చేసిన అఘోరని బుదశారం హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. అఘోరీ ప్రస్తుతం చంచల్ గూడ మహిళా జైలులో ఉన్నారు. మరో వైపు వర్షిణిని భరోసా సెంటర్‌కు తరలించినట్లు సమాచారం. రిమాండ్ నేపథ్యంలో అఘోరి శ్రీనివాస్‌ను ముందుగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిన పోలీసులు, అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఆయనను ట్రాన్స్ జెండర్ ఫీమేల్‌గా గుర్తించారు. దాంతో కంది సబ్ జైలు అధికారులు జైలులోకి ప్రవేశానికి నిరాకరించారు. దానితో పోలీసులు శ్రీనివాస్‌ను మరోసారి వైద్య పరీక్షల కోసం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య నివేదిక ఆధారంగా ఆయనను ఏ జైలుకు తరలించాలన్న దానిపై అధికారులు నిర్ణయం తీసుకున్నారు. చంచల్ గూడ మహిళా జైలుకు తరలించారు.





# బీఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

**భూభారతితో పారదర్శక విధానం**

**దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం**

**అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం**

**సిద్దిపేట, (క్రైమ్ మిర్రర్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

## ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులరిస్టులు మాట్లాడరేం

**రాహుల్ విదేశాలకు వెళ్లినప్పుడల్లా ఏదో అలజడి**

**మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు**




**సిద్దిపేట, (క్రైమ్ మిర్రర్):** జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు. పహల్‌గామ్‌లో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అన్యపుణ్యం తెలవని 27మంది పర్యాటకులను ఉగ్రవాదులు దుర్మార్గంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా దేశంలో అలజడులు జరుగుతున్నాయని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్‌లో తెలంగాణకి చెందిన 150మంది పర్యాటకులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదని.. వారికి దేశం పట్ల ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. తమిళనాడు సిఎం స్టాలిన్, కమలహాసన్, ప్రకాశ్‌రాజ్ ఎందుకు జమ్మూ కశ్మీర్ ఘటనపై నోరు మెదపడం లేదని.. ఈ దేశంపై మీకు ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. టెర్రరిస్ట్ సంస్థలపై మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటు-ందని అన్నారు. రాబర్ట్ వాద్రా బీజేపీపై బురదజల్లటం మానుకోవాలని.. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఒవైసీ పేద ముస్లింల కోసం ఆలోచించడం లేదని చెప్పారు. డెవలప్‌మెంట్‌కి ముస్లింలను దూరంగా ఉంచేది ఏంఐఎం పార్టీ అని విమర్శించారు. గత రెండు రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో జరుగుతున్న సంఘటనలు బాధాకరమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఒక వర్గానికి చెందిన కొంతమంది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మదర్సాల గురించి రేవంత్ ప్రభుత్వం ఆలోచించాలని చెప్పారు. తెలంగాణను ఇస్లామిక్ అడ్డాగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హిందూ ధర్మం పరమత సహనాన్ని పాటించమని చెబుతోందని అన్నారు. హిందూ దేవాలయాల మీద దాడులు చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో ప్రస్తుతం లేరని అన్నారు. మతం పేరిట జరిగిన దాడులను హిందువులు ఖండించాలని.. ఆలోచించాలని చెప్పారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మదర్సాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

## కేసీఆర్ సభ, స్మితా సబర్వాల్ అంశంపై దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు

**కేసీఆర్ సభ విజయవంతం అవుతుందన్న దానం నాగేందర్**

**కేసీఆర్‌ను చూసేందుకు ప్రజలు ఆసక్తిగా ఉన్నారని వెల్లడి**

**గచ్చిబౌలి భూములపై స్మితా సబర్వాల్ ట్వీట్‌లో తప్పేం లేదని వ్యాఖ్య**



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తన వ్యాఖ్యలతో మరోసారి వార్తల్లో నిలిచారు. కేసీఆర్ బహిరంగ సభ, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్మితా సబర్వాల్ చేసిన రీట్వీట్‌పై ఆయన స్పందించారు.బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖరరావు తలపెట్టిన సభ విజయవంతమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూసేందుకు ప్రజలు ఆసక్తిగా ఉన్నారని, ఆయన సభకు పెద్ద సంఖ్యలో జనం హాజరవుతారని దానం అభిప్రాయపడ్డారు.గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన ట్వీట్‌ను దానం నాగేందర్ సమర్థించారు. ఆమె ట్వీట్‌లో ఎలాంటి తప్పు లేదని, ఆమె వాస్తవాన్నే పేర్కొన్నారని అన్నారు. ఆ ట్వీట్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి చేసినట్లుగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే భూముల విషయంలో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై తీవ్రంగా స్పందించిందని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భూముల విషయంలో పునరాలోచన చేస్తుందని దానం వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్ కొన్నిరోజుల క్రితం ఒక యూట్యూబ్ ఛానల్లో మాట్లాడుతూ కేసీఆర్‌పై ప్రశంసలు కురిపించారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని కలిగిస్తున్నాయి.మరోవైపు తెలంగాణ సాధన కోసం ఏర్పడిన బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఎల్కతుర్తి సమీపంలో దాదాపు 1,250 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణం, పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేశారు. సుమారు 40 నుంచి 50 వేల వాహనాలు వచ్చినా ఎటువంటి ఇబ్బంది లేకుండా సభా స్థలికి నలువైపులా ప్రత్యేక పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నట్లు కేటీఆర్ ఇదివరకే తెలిపారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే వాహనాల కోసం వేర్వేరు మార్గాల్లో విస్తారమైన పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఎడిటోరియల్

# యువ ఓటర్లు లక్ష్యంగా బిజెపి కార్యాచరణ

## జాతీయ భావాలతో ఆకట్టుకునేలా వ్యూహం

బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి మార్చాక బిజెపిలో కొంత ఊపు తగ్గింది. తెలంగాణలో అధికారంలోకి చచ్చే ఛాన్స్ ఉన్నా కోల్పోయిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు బిజెపి మళ్లీ పుంజుకునేలా యత్నాలు చేస్తోంది. ఈ దశలో కొత్త అధ్యక్షుడు ఎవరన్న చర్చ సాగుతోంది. సమర్థత కన్నా కులాల కుంపట్లు బిజెపిలో అగ్గి రాజేస్తున్నాయి. బిసిలకే అంటూ కొత్త నినాదం బయలు దేరింది. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా ఇంకా కొనసాగుతున్నందన ఆయన అటు కేంద్రంలోనూ..ఇటు రాష్ట్రంలోనూ దృష్టి పెట్టాల్సి వస్తోంది. ఇదే క్రమంలో తెలంగాణలో పార్టీ పటిష్టతపైనా పెద్దలతో చర్చిస్తున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఓట్ల వేసేది ఎక్కువగా యువతేనని బీజేపీ భావిస్తోంది. సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ

వ్యాప్తంగా ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్యనే ఎక్కువ. తెలంగాణలో మొత్తం 3కోట్ల 03లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి ఓటరు ఎన్‌రోలింగ్ జాబితాలో దాదాపు 4లక్షల మంది 18-19 సంవత్సరాల వయసు ఉన్న కొత్త ఓటర్లు చేరుతున్నారు. మొత్తం ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్య కోటికిపైనే ఉంటుందని, ప్రతీ ఎంపీ , అసెంబ్లి సెగ్మెంట్‌లో వీరి ఓట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని బీజేపీ అంచనా వేస్తోంది.అందుకే యువత ఓట్లను పొందాలంటే జాతీయవాద అంశాలపై వరుస కార్యక్రమాలను నిర్వహించాలని బీజేపీ అధిష్టానం రోడ్ మ్యాప్ ఇచ్చినట్లుగా తెలస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో చాపకింద నీరులా విస్తరించి అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. జాతీయవాద అంశాలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. జాతీయవాద అంశాలను ప్రజల్లో మరీముఖ్యంగా యువతరాన్ని ఆకట్టుకునేవిధంగా ప్రస్తావిస్తూనే స్థానిక సమస్యలను కూడా లేవనెత్తాలని భావిస్తోంది. ఎంపి ఎన్నికల్లో మంచి ఫలితాలు రావడంతో ఇప్పటి నుంచే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ యోచిస్తోంది. జాతీయవాద అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం వెనక యువత ఓట్లను కొల్లగొట్టడమే కాషాయ పార్టీ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. దీర్ఘకాలిక వ్యూహం లక్ష్యంగా చేసుకుని వరుసగా జాతీయవాదాన్ని తట్టిలేపే కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. అధిష్టానం ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి జిల్లాకు , ప్రతి అసెంబ్లి నియోజకవర్గానికి ప్రత్యేకంగా కో.ఆర్డినేటర్లను నియమించి పనిచేస్తోంది. ఇప్పటికే ఆరెస్సెస్ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఎలా సైలెంట్ గా ప్రచారం చేస్తుందో అలా తెలంగాణలోనూ కార్యచరణ ప్రారంభించింది. పోలింగ్ బూత్‌స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో , రాష్ట్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలను ప్లాన్ చేసుకుంటున్నారు. దేశ విభజన సమయంలో చోటు చేసుకున్న మారణకాండపై ప్రచారం, దేశ విభజన గాయాలకు చెందిన ఫోటోలు, ఫిల్మ్‌లను, నాటి వార్తా పత్రికల ప్రతులను ప్రదర్శన చేయడం కూడా వీరి లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ బాగా ఉపయోగిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలనాటికి ప్రతి పల్లెలో జాతీయవాదాన్ని తట్టిలేపుతూ యువతను సంఘటితం చేసేలా బీజేపీ ఎ÷-లాన్ చేసిందని అంటున్నారు. ఇది వర్కవుట్ అయితే సైలెంట్ ఓట్ల సునామీ ఉంటుందని బీజేపీ వర్గాలు నమ్మకంతో ఉన్నాయి. జమిలి ఎన్నికల గురించి పలవరిస్తున్న బిజెపి దీనిని త్వరగా ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నం మొదలు పెట్టింది.

# ఎన్నాళ్లీ ఉచిత భూ పందేరాలు!

రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న భూ పందేరాలు సామాన్యులకు సంకటంగా మారుతున్నాయి. పేరుకు పరిశ్రమల యాజమాన్యాలకు కట్టబెడుతున్నా..తదుపరి కాలంలో ఇవి వ్యాపారానికి మార్చుకుంటున్నారు. ప్రజాప్రయోజనాలు పక్కకు పోతున్న తీరును పట్టించుకోవడం లేదు. ఇటీవల హైదరాబాద్ కంచెగచ్చిబౌలి లో 400 ఎకరాల భూ వివాదం ఈ కోవలోనిదే. గతంలో ఈ భూమిని ఓ పారిశ్రామిక వేత్తకు అప్పగించారు. దానిని కోర్టు ద్వారా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కానీ కాంగ్రెస్ ఇక్కడ చిత్తశద్ధి ప్రదర్శించకుండా మళ్లీ అమ్మకానికి సిద్దపడింది. ఈ క్రమంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో సమస్య తీవ్రత తెలిసింది. ప్రభుత్వాలు తమ అవసరాలు లేదా ఉచిత పథకాల కోసం ఇష్టారీతిన భూములను కట్టబెడుతున్నారు. ప్రపంచాలు తిరుగుతూ రండి పెట్టుబడి పెట్టండి..భూములు ఇస్తాం..విద్యుత్ ఇస్తాం..నీరు ఇస్తాం అని ప్రాచారాలు సాగిస్తున్నారు. విశాఖలో గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన రీతినే తాజాగా టిడిపి ప్రభుత్వం అనుసరిస్తోంది. ఇప్పటికే రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల్లో కమర్షియల్ కార్యకాలా పాల కారణంగా 15 ఎకరాల వరకు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే తాజాగా టిసిఎస్‌కు భూములు కట్టబెట్టడం, అదికూడా అత్యంత చౌకకు అందచేయడం వివాదంగా మారింది. దీనిని విపక్ష వైకాపా కూడా వ్యతిరేకించింది. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా పేరొందిన విశాఖ నగరంలోని రుషికొండ ప్రాంతంలో ఎకరం కేవలం 99 పైసల చొప్పున టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టిసిఎస్‌కు 21.16 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా అప్పగించడం దారుణం. 99 పైసలకు ఎకరా ఎలా అప్పగిస్తారన్నదే సమస్య. రుషికొండలో భూమి విలువ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ రేట్ల ప్రకారం ఒక చదరపు గజం రూ.30 వేలు ప్రాతిపదికగా తీసుకున్నా ఒక ఎకరం సుమారు రూ.15 కోట్లు. అంటే, టిసిఎస్‌కు ఇచ్చిన 21.16 ఎకరాల భూమి సుమారు రూ.320 కోట్లకు మించి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 2012లో జారీ చేసిన జిఒఎంఎస్ 571 ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వరాదు. 2జి స్పెక్ట్రమ్ కేసులో, ఇతర కేసుల్లో ప్రభుత్వ భూముల వంటి ప్రకృతి వనరుల విషయంలో ప్రభుత్వం ప్రజల ట్రస్టీగా మాత్రమే వ్యవహరించాలని, ఆ భూములను ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు మార్కెట్ ధర కన్నా తక్కువకు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిన విషయం అందరికీ తెలిసిందే! కనుక రాష్ట్ర ప్రభుత్వ విధానాలనేగాక సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా టిడిపి కూటమి సర్కారు ఉల్లంఘించినట్లే. ఒక్క 2024 ఏడాదిలో టిసిఎస్ రూ.62,165 కోట్ల లాభం గడించగా అటువంటి కంపెనీకి 99 పైసల లీజుకు విలువైన ప్రభుత్వ భూమిని ముట్టజెప్పడం హాస్యాస్పదం. నిజానికి భూములను ప్రైవేట్ సంస్థలే కొనుగోలు చేయించేలా చూడాలి. 99 పైసలకు ఇవ్వడమన్నది ఎక్కడి విధానమో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. నయా ఉదారవాద విధానాల్లో ముఖ్యాంశమైన ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అమలుకు ఇది తాజా ఉదాహరణ. ఈ నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమన్న మేధావుల విమర్శలు పట్టించుకోవడం లేదు. ఇంత చౌకగా ఊమిని కట్టబెట్టడం, అదీ టిసిఎస్ లాంటి సంస్థకు కట్టబెట్టడం అసవరమా అన్నది ఆలోచనచేయాలి. ఆ భూ పందేరాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయడం అవసరం. ఆ ప్రాంతంలో టిసిఎస్ కంపెనీ ఒక ఐటి పరిశ్రమను పెట్టి 12 వేల ఉద్యోగాలు కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతోంది కానీ గతంలో చాలా కంపెనీల యజమాన్యాలు పెట్టుబడులు పెడతామని, ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి చౌకగా ప్రభుత్వ భూములు తీసుకున్నారేతప్ప యువతకు ఉద్యోగాలు కల్పించలేదు. భూములు ప్రైవేటు కంపెనీల ఆధీనంలోనే ఉండడమేగాక వాటిని బ్యాంకుల్లో కుదువబెట్టి భారీగా రుణాలు తీసుకుని, ఆ తరవాత వాటినీ ఎగ్గొట్టిన ఉదంతాలెన్నో ఉన్నాయి. అనంతపురం లేపాక్షి మొదలు ఒంగోలు వాన్‌పిక్ శ్రీకాకుళం జిల్లా థర్మల్ కేంద్రాల వరకూ వేల ఎకరాల భూములు కార్పొరేట్ కంపెనీల కబంధ హస్తాల్లో చిక్కుకున్న విషయం చంద్రబాబుకు తెలియందికాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఇలాంటి పందేరాలు చూస్తూ ఉండడం సరికాదు. వందలు, వేల ఎకరాలను సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ పెద్దలు ఒక్క సెంటు- జాగా కూడా పేదలకు ఇవ్వరు. పేదల ఇళ్లకు మాత్రం మీనమేషాలు లెక్కబెడతారు. పడావు భూముల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చి అరెస్టు చేయమని, లాఠీలకు పని చెప్పమనీ పోలీసులను పురమాయిస్తారు. ప్రజల సొత్తును, ప్రకృతి సంపదను అధికారంలో వున్నవారు తమ అనుయాయులకు కట్టబెట్టే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం దాదాపు గత నాలుగు దశాబ్దాలుగా అమలవుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, వైఎస్ హయాంలో ఇలాంటి పందేరాలు సాగాయి. ఇప్పుడు చంద్రబాబు మరోమారు తన గారడీ ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సరకార్ తెలంగాణ కూడా ఫార్మాపేరుతో ఇలాగే వ్యవహరిస్తోంది. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వం కూడా ఇదే పెడధోరణిని సాగించింది. ఇప్పుడేమో భూముల పందేరంపై నంగనాచిలా కొట్లాట చేస్తోంది. భూములను కట్టబెట్టడంలో అంతా ఒకే తాను ముక్కలన్నది ప్రజలు గ్రహించాలి. ఇకపోతే ఉమ్మడి ఎపిలో 2006 నుండి 2011 మధ్య 88,492 ఎకరాల భూమిని వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 1,027 వివిధ కంపెనీలకు కట్టబెట్టింది. తద్వారా రాష్ట్ర ఖజానా అక్షరాలా లక్ష కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయిందని కాగ్ తేల్చింది. ఈ విధానాలను దేశంలోకి తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ కాగా ప్రస్తుతం ఓడరేవుల మొదలు విమానాశ్రయాలను సైతం అదానీ, అంబానీలకు కట్టబెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ తీరు చూస్తూనే ఉన్నాం. గంగవరం పోర్టు కోసం పోరాటం చేసి భూములు అప్పగించిన వారు ఇప్పుడు నిరాశ్రయులయ్యారు. కానీ ఆ భూములను, పోర్టును ఆదానీ ఎగురేసుకు పోయారు. కారుచౌకగా భూములు అప్పగించడం, అనుచితమైన రాయితీలివ్వడం, చట్టాలను సడలించే విధానాలతో వచ్చే పెట్టుబడులు రాష్ట్రానికిగానీ, ప్రజలకుగానీ దీర్ఘకాలికమైన ప్రయోజనాలు కలిగించిన దాఖలాలు లేవు. టిసిఎస్ విశాఖలో 12 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నా ప్రస్తుతం అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇతర ఐటి కంపెనీలతో పాటు- ఉద్యోగుల సంఖ్య తగ్గించే దిశలో ఆ కంపెనీ కూడా ఉంది. ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం టిసిఎస్ విషయంలో తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి. రుషికొండలోని ప్రభుత్వ భూమిని మార్కెట్ ధరకు కేటాయించి, ఆదాయాన్ని రాబట్టుకోవాలి.



## అమిర్ డ్రీమ్ ప్రాజెక్ట్..మహాభారతం

### త్వరలోనే పట్టాలకెక్కిస్తానన్న నటుడు

'మహాభారతం' రూపొందించడం తన కల అని స్టార్ హీరో ఆమిర్ ఖాన్ అన్నారు. తనకు ఉన్న పెద్ద ఆశయాల్లో అది కూడా ఒకటని తెలిపారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. భారతీయ ఇతిహాసానికి తాను ప్రాణం పోయాలనుకుంటు- న్నట్లు- వెల్లడించారు. రామాయణ,మహాభార పురాణ ఇతిహాసాలకు ప్రజల్లో ఆదరణ ఎప్పుడూ ఉంటుంది. అఇతే ప్రజల్లో నాటుకున్న భావాలకు భిన్నంగా సినిమాలు తీస్తే బొక్కబోర్లా కొడతారు. ఆదిపురుష్ అందుకే ఫ్లాప్ అయ్యింది. చారిత్రక ఛావా విజయం కూడా మనం గమనించవచ్చు. ఇక ఇప్పటికే బాలీవుడ్‌లో భారీ స్థాయిలో 'రామాయణ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్మాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగంను విడుదల చేయనున్నారు. ఇప్పుడు 'మహాభారతం' కూడా రానుందని చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

ఈ క్రమంలో మహా భారతం'ను నేటితరానికి అందించాలనేది నా కల అని అమిర్ ఖాన్ అన్నారు. ఈ ఏడాది దీని పనులు ప్రారంభించానుకుంటున్నట్లు వెల్లడించారు. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో దీన్ని చూపించలేం. అందుకే సిరీస్‌లుగా దీన్ని అందించాలని నిర్ణయించుకున్నాను. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోని ఎంతోమంది దర్శకులు దీనిలో వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు ఎవరు సరిపోతారో చూసుకొని నటీనటులను ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేనని కూడా తెలిపారు. ఇక గతంలోనూ ఆమిర్ ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. దీని విషయంలో బాధ్యతతోపాటు- భయం కూడా ఉందన్నారు. ఎలాంటి తప్పు లేకుండా భారీస్థాయిలో దీనిని రూపొందించాలనుకుంటున్నా. భారతీయులుగా ఈ కథ మన రక్తంలోనే ఉంది.

# విశాఖ చుట్టూ భూములపై కన్ను

## అధికార పార్టీ నేతలే అసలు గద్దలు

వైకాపాను అదేపనిగా నిగ్గదీసి, విమర్శించిన అధికార కూటమి ఇప్పుడు విశాఖను అప్పనంగా మింగాలని చూస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్టుతో పాటు, ఐటి బూచి చూపి చుట్టుపక్కల భూములను కాజేయాలని అధికార టిడిపి నేతలు చూస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. విశాఖ జిల్లాలో 'ల్యాండ్ పూలింగ్' పక్రియ మళ్లీ మొదలైంది. భీమిలి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఆనందపురం మండలం రామవరం, గంగసాబి అగ్రహారంలలో రూ.వేల కోట్ల విలువైన 245 ఎకరాలను కాజేసేందుకు టిడిపి కీలక ప్రజాప్రతినిధి స్కెచ్ సిద్ధం చేశారు. ఈ భూములను తన అనుయాయులైన పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టి ఆర్థిక లబ్ధి పొందాలని చూస్తున్నారు. తన వ్యూహం పక్కాగా పారేందుకు విశాఖ అర్బన్ మెట్రోపాలిటన్ రీజియన్ అథారిటీ వివిఎంఆర్‌డిఎని తెరపైకి తెచ్చి నేరుగా రంగంలోకి దిగారు. 2014-2019 మధ్యకాలంలో టిడిపి ప్రభుత్వం అమరావతిపై అధిక కేంద్రీకరణ చేయడంతో ఈ పనులు ఆగిపోయాయి. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఈ పక్రియ ముందుకు సాగలేదు. నేడు టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భూసమీకరణ మళ్లీ ప్రారంభమైంది. ఈ నియోజకవర్గానికి చెందిన కీలక ప్రజాప్రతినిధి గతంలో ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరించిన రైతులతో నేరుగా చర్చలు జరుపుతున్నారు. వివిఎంఆర్‌డిఎ అధికారులూ వచ్చారని, గతంలో చెప్పిన విధంగా ఎ÷-లాట్లు- ఇస్తామని చెబుతున్నారని రైతులు తెలిపారు. తొమ్మిదేళ్ల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ పక్రియ ప్రారంభించింది. 2016 అక్టోబర్ 14న జిఓ నంబర్ 290ని తీసుకొచ్చింది. భూములను ప్లాట్లుగా మార్చి రైతులకు ఎకరాకు 900 గజాలు వివిఎంఆర్‌డిఎ ద్వారా అభివృద్ధి చేసి ఇస్తామని ప్రకటించింది. అనందపుర మండలంలోని గంగసాని అగ్రహారం సర్వే 1, 2 నెంబరులో 135 ఎకరాలు, రామవరం సర్వే నెంబరు 121లో 110 ఎకరాలు చొప్పున సమీకరించేందుకు సిద్ధమైంది. ఈ భూములు 170 మంది రైతుల సాగులో ఉన్నాయి. శొంఠ్యాం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో, కనమాం-గోరంట మధ్య రోడ్డుకు అనుకొని ఉన్న ఈ ప్రాంతంలో ఎకరా భూమి కోట్ల రూపాయల్లో ఉంది. అప్పట్లో రాజకీయ దళారులు రంగ ప్రవేశం చేసి ఈ భూములకు ఎకరాకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ కొందరి రైతులకు అడ్వాన్స్‌లు ఇచ్చారు. జీడి, మామిడి తోటలు ఉన్న ఈ భూములను చదును చేసినా ప్లాట్లు వేసే పక్రియ ప్రారంభం కాలేదు. అప్పట్లో భూసమీకరణకు అంగీకరించినందున మరో ఆరు నెలల్లో రైతులకు ఎకరాకు 900 గజాల చొప్పున ఎ÷-లాట్లు- ఇస్తామని, ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడేలా వివిఎంఆర్‌డిఎ చర్యలు తీసుకుంటు-ందని



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెబుతున్నారు. మాదాపూర్, గచ్చిబౌలి తరహాలో ఇక్కడికి ఐటి కంపెనీలు రాబోతున్నాయని ఊదరగొడుతున్నారు. గతంలో టిడిపి ఆధ్వర్యంలో ఎంవిపి కాలనీ లే అవుట్, మిథిలాపురి కాలనీ లే అవుట్లు- రూపుదిద్దుకున్నాయని, ఇదే తరహాలో గంగసాని అగ్రహారం, రామవరం అభివృద్ధి చెందనున్నాయని ఈ నెల పదిన ఈ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వివిఎంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్‌విశ్వనాథన్, చైర్మన్ ప్రణవ్ గోపాల్ రైతులకు చెప్పుకొచ్చారు. ల్యాండ్ పూలింగ్ కింద తీసుకోనున్న భూముల్లో ఎమ్మెల్యే గంటా భూమి పూజ చేశారు. దీనిలో వివిఎంఆర్‌డి అధికారులు కూడా పాల్గొన్నారు. మొత్తానికి మళ్లీ భూముల కాజేతకు రంగం సిద్దం అయ్యిందన్న ప్రచారం సాగుతోంది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption


# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పథకాలు అందాలి: సిపిఐ మర్రిగూడ మండల సమితి




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం అర్హులకు అందాలని, ఎటువంటి రాజకీయం చెయ్యకుండా ప్రభుత్వ ఫలాలు అందాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి అన్నారు.. అల్వాల నర్సింహా రెడ్డి అధ్యక్షతన గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ మర్రిగూడ మండల సమితి సమావేశాన్ని, పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్బంగా కార్యదర్శి బిక్షంరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ పథకాలు ఏవైనా సరే, అర్హులైన పేదలందరికీ అందేలా చూడాలని, అధికారుల పర్యవేక్షణ కరువై అనధికారికంగా లబ్ధిదారుల ఎంపిక చేపడుతున్నట్టు, గ్రామస్థాయిలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.. అటువంటి చర్యలు ఏమైనా జరిగినట్లయితే, లబ్ధిదారుల ఎంపికలో నిర్లక్ష్యం వహించినట్లయితే, వాటి బాధ్యత అధికారులు వహించాల్సి వస్తుందన్నారు.. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్లి, పేదలకు న్యాయం జరిగే వరకూ కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు అండగా ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ మాట్లాడుతూ,ఈనెల 20 నుండి మే 20 వరకు సిపిఐ గ్రామ శాఖ మహాసభలను జరుపుకొని, మే 31న మర్రిగూడ మండల మహాసభను జరుపుకొనుటకు, కార్యకర్తలు నూతన ఉత్సాహంతో గ్రామశాఖ మహాసభ నిర్వహించుకుని, పార్టీ వైభవానికి కృషి చేయాలని, గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు పేదలకు అందే విధంగా ప్రతి సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి చొరవ తీసుకోవాలని, ప్రతి ఒక్క కార్యకర్త పేదల వైపున నిలబడి కొట్లాడాలని, అర్హులందరికీ అవకాశాలు దక్కే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ఎంపిక ప్రక్రియలో గందరగోళం నెలకొన్నట్లు, గ్రామస్థాయిలో చర్చలు జరుగుతున్న సందర్భంలో, అర్హులందరినీ కూడగట్టి లబ్ధిదారులు ఎంపికలో ముందుండి అవకాశాలు అందేలా చూడాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్, ఎరుకల నిరంజన్, కొన్రెడ్డి గిరి, సీనియర్ నాయకులు, ఎరుకల యాదయ్య ఆకుల వెంకటరాములు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్, ఆయా గ్రామశాఖ కార్యదర్శులు, అంజయ్య, బాలకిషన్, అంజయ్య, మేతరి యాదయ్య, పొట్ట అశోక్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాబర్ట్ వాద్రా వ్యాఖ్యలు అర్ధరహితం...

**కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడింది..**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఎండపెల్లి:బిజెపి పాలనలో హిందువులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వలన ముస్లింలు బలహీనులు కావడం వల్లనే జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు దాడి చేశారని రాబార్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలు యావత్ ప్రపంచం నివ్వెర పోయేలా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు విమర్శించారు.ఎండపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశం అంటేనే హిందువుల దేశమని అందుకే దీనిని హిందుస్థాన్ అంటారని అన్నారు. దేశంలో ప్రధాన హిందూ ఆలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండోమెంట్ పరిధిలోకి తీసుకొచ్చి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని మౌల్వీలకు,పాస్టర్లకు జీతాలుగా ఇస్తుందని అన్నారు. లౌకిక దేశం అని చెప్పే కాంగ్రెస్ పార్టీ ఎండోమెంట్ పరిధిలోకి మసీదులను చర్చిలను ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. ప్రపంచంలో 200 దేశాలకు పైగా ఉంటే అందులో 57 దేశాలు ముస్లిం దేశాలని ఒక్క భారతదేశం తప్ప మిగతా దేశాలు క్రైస్తవ దేశాలని అలాంటప్పుడు హిందువులకు ఉన్న ఒకే ఒక దేశంలో రక్షణ కరువై శరణార్థులుగా మారితే ఏ దేశంలో బతకాలో రాబర్ట్ వాద్రా సమాధానం చెప్పాలన్నారు. 1975 సంవత్సరంలో ఎమర్జెన్సీ ప్రకటించి పార్లమెంటు తలుపులు మూయించి లౌకిక వాదం అనే పదాన్ని బలవంతంగ రాజ్యాంగంలో చొప్పించి భారత దేశ అస్తిత్వం మీద కాంగ్రెస్ దాడి చేపిస్తుందని ఆరోపించారు. రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో అత్యధిక సార్లు రాజ్యాంగ సవరణ చేసి నేడు జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ పేరిట రాజ్యాంగాన్ని రక్షించండి అంటూ భారత రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరగడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు లేద అని ప్రశ్నించారు.కాంగ్రెస్ హయాంలో ఏడు రాష్ట్రాలలో హిందువులను మైనారిటీలుగా చేసిందని రాజీవ్ గాంధీ హయాంలో 35 లక్షల మంది హిందువులు శరణార్థులుగా మరి ఢిల్లీ పురవీధుల్లో అన్నమో రామచంద్ర అంటూ బిక్కుబిక్కు మని గడిపిన రోజులు గుర్తు చేసుకొవాలని అన్నారు.రాబర్ట్ చేసిన వ్యాఖ్యల వల్ల కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని గుర్తింపు కార్డులు చూసి సంతృప్తి చెందక హిందువుల ప్రైవేట్ పార్టులు తనిఖీ చేసి చంపిన దుర్ఘటనను ఖండించాల్సింది పోయి ఉగ్రవాదులకు మద్దతుగా మాట్లాడడం పాకిస్తాన్ ను ప్రేమించడం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని దుయ్యబట్టారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు రావు హన్మంత రావు జిల్లా నాయకులు తీగుల్ల సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# నూతన బార్ అసోసియేషన్ కమిటీ ప్రమాణ స్వీకారం

**పహాల్గాం ఘటనపై న్యాయవాదుల సంఘం స్పందన**

**సంతాప సూచకంగా బహుమతులు తిరస్కరణ :** క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ న్యాయవాదుల సంఘం (బార్ అసోసియేషన్) ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా అలుగుబెల్లి భూపతిరెడ్డి విజయం సాధించారు. ఉపాధ్యక్షులుగా సుండి శ్రీనివాస్, కోశాధికారిగా గొడ్డటి సాయికుమార్ యాదవ్ ఎన్నికయ్యారు.బుధవారం నాడు కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ %-% "పర భేదాలను పక్కన పెట్టి న్యాయవాదుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తాము" అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, సీనియర్-జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. పహాల్గాం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు, కార్యదర్శులు మాట్లాడుతూ %-% "పహాల్గాం ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాం. ఈ నేపథ్యంలో ఎలాంటి సన్మానాలు, శాలువాలు, బొకేలు స్వీకరించబోమని స్పష్టం చేస్తాం" అని తెలిపారు.కార్యక్రమంలో గౌరు వెంకటేశ్వర్లు, లింగంపల్లి అంజయ్య, మాలి ఉమాశంకర్ రెడ్డి, గోదాల వెంకటరెడ్డి, మంద సైదులు, ముప్వ అరుణ్ కుమార్, రఘురామారావు, ఇబ్రహీం, గూడూరు శ్రీనివాసరావు, చంద్రశేఖర్రెడ్డి, పవన్ కుమార్, రెడ్డిపల్లి సైదులు, ఆర్. భాస్కర్, మట్టయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల కోర్టు కు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు

**ఉద్యమ పోరాటాల వలనే ఎస్సీ వర్గీకరణ సాధించాం**

**ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి.**




జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన కోర్టు కు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన వస్తుందా సందర్భంగా జాతీయ రహదారు దిగ్బంధం చేయడంలో భాగంగా 2022 సం" ఆగస్టు 3 న కరీంనగర్ ప్రధాన రహదారి మల్యాల ఎక్స్ రోడ్ వద్ద దిబ్బంధం చేశారు. దిగ్బంధం చేస్తున్న సమయంలో మల్యాల పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. %ూా%1గా మీసాల సాయిలు %ూా% 2గా నక్క సతీష్ %ూా%3 గా సురుగు శ్రీనివాస్ %ూా% 4గా బొల్లె అనిల్ %ూా%5 గా నలవాల వినోద్ %ూా%6 గా బెజ్జంకి శ్రీనివాస్ %ూా% 7గా దొనకొండ నరేష్ %ూా%8 గా కట్కూరి కరుణాకర్ పై కేసు నమోదు అయ్యాయి. గురువారం స్థానిక కోర్టుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘకాలం పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని న్యాయబద్ధమైన మా పోరాటాన్ని వంచి వేయడానికి మాపై కేసులు పెట్టి ఉద్యమాన్ని ఆపే విధంగా ప్రయత్నించారని తెలిపారు.వెంటనే ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ శ్రీనివాస్ జిల్లా సీనియర్ నాయకులు నక్క సతీష్, బోల్లి అనిల్ మీసాల సాయిలు, సీనియర్ న్యాయవాదులు బిరుదుల లక్ష్మణ్, బొల్లె రాజన్న,కటుకూరు కరుణాకర్ పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని కొంపెల్లి ఐకెపి కేంద్రాన్ని సందర్శించారు.ఐకెపికి సంబందించిన పుస్తకాలను పరిశీలించి మాట్లాడారు.రైతులు తాలు,తేమ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు.ఎపిఎం మైసేశ్వరరావు,సీసీ అంజయ్య గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.

# పహాల్గామ్ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

**ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు అంజద్**



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అంజద్ తీవ్రంగా ఖండించారు, మృతులకు నివాళులర్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.జమ్మూ కాశ్మీర్ లో పర్యటించడానికి వెళ్లిన యాత్రికులను ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మిల్ట్రీ దుస్తుల్లో ఉగ్రవాదులు వచ్చారని కథనాలు వెలువడుతున్నాయని, మొత్తం ఘటనపై సమగ్ర విచారణ చేసి వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. కాశ్మీర్ ప్రజలంతా ఉగ్రవాదుల దాడులకు నిరసనగా బంద్ ప్రకటించి, పాటించడం మంచి పరిణామమన్నారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఉగ్రవాదుల చర్యలను ఖండించారు, మృతుల కుటుంబాలకు అందరం అండగా నిలబడాలని కోరారు. సమావేశంలో అవాజ్ నాయకులు ఆయూబ్, కరిమున్నిసా బేగం, సమద్ పాల్గొన్నారు.

**జమ్ము కాశ్మీర్‌లో టెర్రరిస్టుల దాడికి నిరసనగా అత్తాపూర్ డివిజన్లో ర్యాలీ - పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం**



గండిపేట్ :(క్రైమ్ మిర్రర్): జమ్ము కాశ్మీర్‌లో టెర్రరిస్టులు ఇటీవల చేసిన హింసాత్మక దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అత్తాపూర్ డివిజన్లో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాకిస్తాన్ ను నిరసిస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్ హాజరై మాట్లాడుతూ,పాకిస్తాన్ టెర్రరిస్టులు జరిపిన మారణహోమాన్ని భారత దేశం ఎప్పటికీ మరచిపోదు. పాకిస్తాన్‌కి తగిన శిక్ష ఖచ్చితంగా ఎదురవుతుంది. అవసరమైతే పాకిస్తాన్‌ను చరిత్ర పుటల నుంచి తీసివేస్తాం,అని ఆగ్రహంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కొమురయ్య, బోస్ పల్లి ప్రతాప్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్, డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, కడెం సుధాకర్, జయనంద్ రెడ్డి, విజయ్ కుమార్, కిరణ్, కిట్టు, జి. రాజు, పి. వెంకట్ రెడ్డి, నల్లింగ్ రమేష్, జయ ప్రకాష్ రెడ్డి, సహదేవ్ రెడ్డి, విజయ స్వామి, శశికాంత్ శర్మ, ఎస్. వాసు, స్టార్ చిన్న, ముఖేష్, బిరోధర్, లకన్, విజయ్, ఉమా, అనురాధ, అనిల్, గుర్ఫీ సింగ్ తదితరులు పాల్గొన్నారు......





## జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### ప్రజల్లో కాంగ్రెస్ సేవలను విస్తృతంగా పరిచయం చేయాలి

గండిపేట్ :(క్రైమ్ మిర్రర్): జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి చౌరస్తాలో జరిగిన సమావేశంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నార్సింగి చౌరస్తా నుంచి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్" అనే అభియాన్‌ను భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా స్వాతంత్ర పోరాటం నుంచి నేటివరకూ కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన తరువాత అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే దిశగా ఈ కార్యక్రమం సాగుతుందన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానించే విధంగా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని, ప్రజాస్వామ్యాన్ని ఖండించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, గండిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ యాదవ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు కుమార్ గౌడ్, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు......

## పేదలకు అండగా నిలబడడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: పేదలకు అండగా నిలబడడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సూచించారు. గురువారం పరిగి మండలంలోని చిగురాల్ పల్లి,గోవిందాపూర్, లక్మాపూర్,మిట్ట కోడూరు గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామలలో గాంధీజీ,అంబెద్కర్, పటాలను రాజ్యాంగాన్నీ చేతిలో పట్టుకొని గ్రామలలో ఉన్న వార్డుల్లో ర్యాలీగా తిరుగుతూ వారి విలువలను ప్రజలకు తెలియజేసారు.అనంతరం చిగురాల్ పల్లి గ్రామంలో 15 లక్షల నిర్మించిన సిసి రోడ్లను, 20లక్షల వ్యయంతో చిన్న వాగుకు బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గోవిందాపూర్ 15 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను మిట్ట కోడూరు గ్రామంలో 30 లక్షల నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. లక్నాపూర్ గ్రామంలో 15 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. చిగురాల్ పల్లిలో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో భోజనం చేసిన ఎమ్మెల్యేపరిగి మండలం చిగురాల్ పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గుడిపల్లి లక్ష్మీ శ్రీను దంపతుల ఇంట్లో దళిత కుటుంబంతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న సన్న బియ్యంతో సహపంక్తి భోజనం చేషారు.ఈ సందర్భంగా ఆ కుటుంబంతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మెడలో గులాబీ కండువతో ఒచ్చిపోరా.. సాయిచందు పాలపిట్టై వరంగల్ రజతోత్సవ సభకు





**సంస్థాన్ నారాయణపూర్,ఏప్రిల్ 24(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర కళాకారుడు, గాయకుడు,రాజకీయ నాయకుడు సాయిచందు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రాజకీయ చైతన్యం కలిగిన అమరచింత గ్రామంలో పుట్టిండు.తన బాల్యం విద్యాభ్యాసమంతా స్వగ్రామంలోనే చదివి, ఉన్నత విద్య కొరకు హైదరాబాద్‌కు చేరుకున్నాడు. కుటుంబ నేపథ్యం, వారసత్వపరంగా తనకు చిన్నతనం నుండే పాటలు పాడటం అలవాటయింది.పై చదువుల కొరకు ఉస్మానియా యూనివర్సిటీలో చేరిన సందర్భంలో తెలంగాణ ఉద్యమంలో తన పాత్రను పోషించి బి(టి)ఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో పల్లెలు, పట్టణాలు ఏకమై కదం తొక్కుతూ పదం పాడుతూ స్వరాష్ట్ర ఏర్పాటు కొరకు తెలంగాణ ఉద్యమంలో సబ్బండ కులాలు పాల్గొనేలా తన పాట,మాట,ఆట ద్వారా ప్రతి పల్లెకు తెలంగాణ ధూంధాం కార్యక్రమం పేరిట చేరుకొని సభ్య సమాజాన్ని తన పాట ద్వారా చైతన్య పరిచిండు సాయిచంద్. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారుల బలిదానాలపై వ్రాసిన పాటలను ఆలపిస్తూ ప్రజలను ఉత్తేజిత్తులను చేశాడు. మలిదశ ఉద్యమంలో ఎన్నో ధూంధాం కార్యక్రమాల్లో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించాడు. బి(టి)ఆర్ఎస్ పార్టీ 14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో పార్టీ నిర్వహించిన ప్రతి బహిరంగ సభలోను, ప్రతి కార్యక్రమంలోనూ సాయిచంద్ పాటలేనిదే సభ నడిచేది కాదు గంటల తరబడి ప్రజల్ని సభలో కదలకుండా ఉంచగలడు తన పాట ద్వారా, పార్టీకి రాసి పాడిన పాటలు విజయవంతమై ఒక వెలుగు వెలిగినవి. మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతచారి పై పార్టీ ప్లీనరీ సభలో " రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా " అనే పాటతో లక్షలాదిమంది కండ్లకు కన్నీళ్లు తెప్పించిండు. ఈ సంఘటన తెలంగాణ ప్రజానీకాన్ని ప్రధానంగా విద్యార్థి, యువకులను ఉద్యమం వైపు నడిపించాయి.ఉద్యమం ఉధృతంగా, ఉవ్వెత్తున ఎగసిపడుతున్న సందర్భంలో సాయిచందు పాటలు రాష్ట్రం సిద్ధించడానికి ఎంతగానో ఉపయోగపడినవి అనే మాట చెప్పక తప్పదు. సాయిచందు దళిత జాతిలో పుట్టిన ఆణిముత్యం, విద్యావంతుడు, విజ్ఞానవంతుడు తన సాహిత్యం ద్వారా మేధస్సును ఉపయోగించి రాసి పాడిన పాటలతో కోట్లది మంది హృదయాలను గెలుచుకున్నాడు. రాష్ట్రంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా తన పాటకు అభిమానులు ఉన్నారు.తన జీవిత ప్రయాణంలో అంటరానితనం, వివక్షను ప్రత్యక్షంగా ఎదుర్కొన్న సందర్భంలో సమాజంలోని అసమానతులపై దేశమే చేతన్యపడే విధంగా పాటలు పాడిండు సాయిచంద్.. ఎవ్వడు చెప్పిండు రా మేం తక్కువ జాతోల్లని... యాడా రాసుందిరా మీరు ఎక్కువ జాతోల్లని.. అనే పాటలతో సభ్య సమాజాన్ని చైతన్య పరిచిండు. ఉద్యమ సమయంలో తెలంగాణ మొత్తం చుట్టూ తిరిగేది ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో పార్టీ ధూంధాం కార్యక్రమాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సభలు , సమావేశాల్లో రాత్రింబవళ్లు తిరిగిండు సాయిచంద్.కుటుంబ పెద్దలు నిరాకరించిన పార్టీ పెద్దల అండదండలతో ప్రేమ వివాహం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచాడు. 14 ఏళ్ల ఉద్యమ పోరాటం తర్వాత రాష్ట్రం సిద్ధించిన సందర్భంలో తన ఆనందానికి అవధులు లేవు. తన జీవిత ఆశయం తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో, రాష్ట్ర ఏర్పాటు తర్వాత బి(టి)ఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత.. సాయిచంద్ రాష్ట్ర ఏర్పాటులో కళాకారుల పాత్ర ఎనలేనిదని వారికి గుర్తింపు నిచ్చే విధంగా భరోసా కల్పించే విధంగా కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకెళ్లిన సందర్భంలో.. ముఖ్యమంత్రి కేసీఆర్ సనుకులంగా స్పందించి కళాకారుల ఆదుకోవాలనే కోణంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా సంస్కృతిక విభాగాన్ని ఏర్పాటు చేసి కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగింది.అందులో కీలక భూమిక పోషించాడు సాయిచంద్. అనంతరం రాష్ట్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తీరుపై ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై పాటలు రాసి పాడిండు. పార్టీ అభ్యర్థులు ఏ ఎన్నికల్లో నిలిచిన ప్రచార సభలో సాయిచంద్ రాగంతోనే సభ ప్రారంభమయ్యే పరిస్థితి. సాయిచంద్ పార్టీకి వెన్నుముక లాంటివాడని పార్టీ పెద్దలు పలువురు మాట్లాడిన సందర్భాలు లేకపోలేదు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నిర్వహించిన ప్రతి బహిరంగసభలో తన పాటలతో చైతన్యం నింపేవాడు. అభ్యర్థుల గెలుపులో సాయి చంద్ పాట కీలక భూమిక పోషించేది. ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సిద్ధించి అభివృద్ధి చెందుతున్న తీరును, తెలంగాణకు కెసిఆర్ ఏ శ్రీరామరక్ష అనే నినాదాన్ని ప్రజలకు అద్దం పట్టేలా అర్థవంతంగా వివరించేవాడు మాట, పాట, ఆట ద్వారా.. తన బలమైన మరొక ఆశయం తను చట్టసభలకు వెళ్లాలని సంకల్పంతో, బలమైన విశ్వాసంతో క్రమశిక్షణగా, నిబద్ధతతో పార్టీలో పనిచేసిన తీరుకు అధిష్టానం అవకాశం కల్పిస్తుందనే నమ్మకంతో సాయిచంద్ 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వుడు అయిన నాగర్ కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గానికి టికెట్ ఆశించాడు. కొన్ని కారణాలవల్ల టికెట్ దక్కలేదు. అవకాశం రాకున్నా అదే ఉత్సాహంతో పార్టీకి విధేయుడుగా పని చేసినాడు..అదే క్రమంలో తర్వాత తెలంగాణ శాసనమండలికి 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల స్థానానికి బి(టి)ఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆయన పేరును పరిశీలించింది అధిష్టానం చివరి వరకు తన పేరును పరిగణలోకి తీసుకొని అవకాశం కలిపించేందుకు సర్వం సిద్ధమైనప్పటికీ వివిధ రాజకీయ సమీకరణలతో ఎమ్మెల్సీగా సాయిచంద్ కు అవకాశం రాకపోయినప్పటికీ, ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే రాష్ట్రస్థాయిలో గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించింది పార్టీ అధిష్టానం, ప్రభుత్వం. విద్యార్థి ఉద్యమాలను, బహుజన సంఘాలను, మేధావివర్గం నాయకులను, దళిత సంఘాలను రాజకీయంగా చైతన్య పడేవిధంగా నిత్యం ప్రోత్సహించేవాడు. తనతో పాటు ఉద్యమంలో ప్రయాణించిన మిత్ర బృందాన్ని, పార్టీ నాయకులను, కార్యకర్తలను అవకాశమున్న ప్రతిచోట ఆదుకొని కేసీఆర్ ఆశీర్వాదంతో వారి కుటుంబాల్లో వెలుగులు నింపిండు సాయిచంద్. రాష్ట్ర ఏర్పాటు ఆశయం సిద్ధించింది, ప్రేమ వివాహం, ఇద్దరు పిల్లలు, రాష్ట్ర ప్రభుత్వంలో కీలక స్థాయిలో పదవి బాధ్యతలు కొనసాగుతున్న ఆనంద సందర్భంలో జూన్ 29, 2023న గుండెలు పగిలే వార్త వినాల్సి వచ్చింది.గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ గుండెపోటుతో మృతి అనే విషయంతో అందరి కంట్లో కన్నీళ్లే రోజంతా. దేవుడు పగబట్టాడేమో తెలియదు కానీ మూడు పదుల వయసులోనే గొప్ప కళాకారున్ని, భవిష్యత్తు నాయకుడిని, తెలంగాణ సమాజానికి దూరం చేసిండు దేవుడు. తర్వాత గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ గా సాయిచంద్ సతీమణికి రజనికి అవకాశం కల్పించారు. తను కూడా సమర్థవంతంగా తన బాధ్యతను నిర్వర్తించింది పదవిలో ఉన్నంతకాలం, రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది పార్టీలో మహిళా విభాగంలో ముందు వరుసలో నిలబడుతుంది. సాయి చందు ఆశయ సాధన కోసం రజిని కృషి చేస్తుందని విశ్వాసం సాయిచంద్ అభిమానుల్లో పార్టీ కార్యకర్తల్లో ఉన్నది. సాయిచంద్ ఆశయం తన సతీమణి రజినితో భర్తీ అవుతుందనే నమ్మకం ప్రతి కార్యకర్త, నాయకుల్లో ఉన్నది. పార్టీ అధినేత కేసిఆర్ అవకాశం తప్పకుండా కల్పిస్తారనే బలమైన నమ్మకం ఉన్నది. సాయిచంద్ సతీమణి రజిని తప్పకుండా చట్టసభలకు వెళ్లాలని తెలంగాణ సమాజం కోరుకుంటున్నది. విద్యావంతురాలు, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి, మంచి వాక్చాతుర్యం మాట్లాడగలదు, మహిళా కోటలో పార్టీ అధినేత కెసిఆర్ ఆశీర్వాదంతో చట్టసభలకు వెళుతుందనే విశ్వాసం నమ్మకం మాకైతే ఉంది. పార్టీ ఏర్పాటు చేసి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో, రజతోత్సవ పండుగ సందర్భంగా ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బహిరంగ సభలో పాలపిట్టై కనిపించాలని సాయిచంద్ ని కోరుతున్నారు అభిమానులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు.... మన పార్టీ జరిపే రజతోత్సవ పండుగకు మెడలో గులాబీ కండువతో వచ్చిపోరా.. సాయి చందు అని పాడుతున్నారు. ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు తెలంగాణ ప్రజలు, సాయిచందు పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని.. భవిష్యత్తులో సాయిచంద్ సతీమణి రజీని రాజకీయాల్లో ఉన్నతంగా రాలించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

గుండమల్ల సతీష్ కుమార్.
సంస్థాన్ నారాయణపురం.
94931 55522.

## అక్రమంగా డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను అరెస్ట్ - డీఎస్పీ శివరాం రెడ్డి

### మెడికల్ షాప్ నిర్వాహకులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా డ్రగ్స్ అమ్మినట్లయితే తప్పవు చర్యలు.

### షాప్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు.



నల్లగొండ(క్రైమ్ మిర్రర్): నల్లగొండ జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా ఎంతో మంది యువతకు డ్రగ్స్, గంజాయి తీసుకోవడం వలన జరిగే అనర్థాలపై వివరిస్తూ అవగాహన కల్పించడం, డ్రగ్స్ అలవాటు పడిన యువతకు రిహాబిలిటేషన్, వైద్య సహాయం కూడా అందించి వారిని తిరిగి మామూలు వ్యక్తుల్లాగా మార్చడమే లక్ష్యంగా నల్లగొండ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు.. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ గంజాయి, డ్రగ్స్ పట్ల సమాచారం ఇవ్వడం చాలా కీలక పరిణామం.. అయితే కొంతమంది యువత డ్రగ్స్ కి బానిసై, తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపించి నేరాలకు పాల్పడుతున్నారు.. ఈ కట్టడి నేపథ్యంలో 23 ఏప్రిల్ రోజున ఉదయం 11 గంటల సమయంలో, మునుగోడు రోడ్లో నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎస్సై సందీప్ రెడ్డి, సిబ్బంది కలిసి మునుగోడు రోడ్డులో వాహన తనిఖీ నిర్వహిస్తుండగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా బైక్ పై బ్యాగుతో ఉండగా, అతన్ని పట్టుబడి చేసి విచారించగా, అతని పేరు మమ్మద్ ఖాజా వసీముద్దీన్ అలియాస్ వసీం, మరో వ్యక్తి కాజా షోయబ్, మరో వ్యక్తి అమేర్ ఉండగా ఇద్దరు పరారీలో ఉన్నారు.. నల్గొండ చుట్టుపక్కల మెడికల్ షాపులలో ఇట్టి టాబ్లెట్స్ అమ్మట్లేదని, పోలీసువారికి ఇక్కడ నిఘా ఉంటుందని, ఆరు నెలల నుండి పిడుగురాళ్ల లోని ఛాయా మెడికల్ షాప్ నిర్వాహకుడైన మణిదీప్ దగ్గరికి బైక్ పై వెళ్లి, ఒక షీటును వంద రూపాయలకు కొని, అట్టి టాబ్లెట్స్ ను వినియోగిస్తూ, అవసరం ఉన్నవారికి 180 రూపాయలకు అమ్ముతూ డబ్బులు సంపాదిస్తున్నాము పోలీసుల విచారణలో తెలిసింది.. ఇదే క్రమంలో మమ్మద్ వసీముద్దీన్ 288 టాబ్లెట్స్ షీట్స్ తీసుకుని, అవసరం ఉన్నవారికి అమ్ముదామని వెళుతూ ఉండగా పట్టుబడ్డారు.. ఇతడిని తీసుకొని గురజాలలోనే మెడికల్ షాప్ నిర్వాహకుడైన మణి దీపిని పట్టుబడి చేసి, అతని వద్ద నుండి 15 షీట్స్, సెల్ ఫోన్, షాపు డాక్యుమెంట్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. పట్టుబడిన వసీముద్దీన్, మణిదీప్లను కోర్టుకు జ్యుడీషియల్ రిమాండ్ కి పంపిస్తూ, సీజ్ చేసిన టాబ్లెట్స్, బైక్, నగదు, సెల్ ఫోన్లను కోర్టుకు సమర్పించారు.. ఈ సందర్భంగా నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ, మెడికల్ షాప్ నిర్వాహకులు, ఎట్టి పరిస్థితులలో కూడా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా టాబ్లెట్స్ అమ్మరాదని, ఒకవేళ అధిక డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో, అమ్మినట్లయితే తప్పకుండా జైలుకి వెళ్ళడం తప్పదని, షాప్ లైసెన్స్ రద్దు చేయడం ఖాయమని హెచ్చరిస్తూ, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో మెడికల్ షాప్ వాళ్ళందరూ కూడా భాగస్వామ్యం అవుతూ, వారి వంతు బాధ్యతగా ఎవరైనా యువత అనుమానాస్పదంగా ఇట్టి టాబ్లెట్స్ గురించి వచ్చినట్లయితే, వెంటనే 100 కి గాని సమీప పోలీస్ స్టేషన్ గాని సమాచారం అందించాలని సూచించారు.. ఇట్టి కేసులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పని చేసిన, ఎస్సైలు శంకర్, సందీప్ రెడ్డి, కానిస్టేబుల్స్ రబ్బాని వెంకటనారాయణ, కిరణ్, షకీల్, శ్రీకాంత్, సైదుల్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర అభినందించారు.

# భూ భారతి చట్టం విలువైనది..
# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి..



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): భూ భారతి చట్టం దేశంలోనే ఒక విప్లవాత్మక చట్టమని, మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ప్రతిష్టాత్మక భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు, అవగాహన కార్యక్రమాలలో భాగంగా, గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత ప్రభుత్వం రాత్రికి రాత్రే ఏకపక్షంగా ధరణి పోర్టల్ తీసుకువచ్చిందని, దీనివల్ల ఎంతోమంది రైతులు వారి సమస్యలను పరిష్కరించుకోలేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. భూమికి, రైతుకు అవినాభావ సంబంధం ఉంటుందని, భూమిని నమ్ముకొని దేశంలో ఎంతోమంది బ్రతుకుతున్నారని, అలాంటి భూములకు సంబంధించిన సమస్యలను తీర్చడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు తీవ్రమైన అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్ కొద్దిమందిని మాత్రమే దృష్టిలో పెట్టుకుని తయారు చేసిందని, తమ ప్రభుత్వం వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా భూ భారతి వంటి విప్లవాత్మక చట్టాన్ని తెచ్చిందన్నారు. భూ భారతి వల్ల 99 శాతం సమస్యలు తహసిల్దార్, ఆర్డీవో స్థాయిలో పరిష్కరించేలా అధికార వికేంద్రీకరణ చేయడం జరిగిందన్నారు.. భూముల విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, ఎక్కడైనా భూముల విషయంలో రైతులకు అన్యాయం జరిగినట్లయితే తమ దగ్గరకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.. రాబోయే రోజుల్లో భూ భారతి చట్టంలో మరిన్ని వేసులుబాట్లు కల్పించి, రైతులకు మరింత సులభతరం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రైతులకు భూముల విషయంలో ఎలాంటి అపోహాలు ఉండకూడదని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని చేయడమే కాకుండా, అందరికీ అవగాహన కల్పించాలని మండలాలలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ చట్టం అమలులో భాగంగా ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారిని నియమించనున్నామని, అలాగే లైసెన్స్ కలిగిన సర్వేయర్లను కూడా నియమిస్తున్నామన్నారు.. అందరికీ అందుబాటులో ఉండే విధంగా అందరికీ పారదర్శకంగా ఉండేలా, ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, రైతులందరూ ఈ చట్టం పట్ల అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శివన్నగూడెం రిజర్వాయర్ నిర్మిస్తే మునుగోడు నియోజకవర్గంలోని రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అంది సస్యశ్యామలమవుతుందని, అలాంటి ప్రాజెక్టును రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని తెలిపారు. శివన్నగూడెం కింద నాలుగు గ్రామాలు ముంపునకు గురికాగా, 90 శాతం పునరావాసం పూర్తి చేసామని, కేవలం 10 శాతం మాత్రమే మిగిలి ఉందని, 10 శాతం బాధితులకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ధరణిలో పరిష్కారం కానీ ఎన్నో సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. గతంలో ధరణి ఉన్నప్పుడు మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే చాలా మందికి పరిష్కారం కాలేదని, కానీ ఇప్పుడు 30 రోజుల్లో మ్యుటేవేషన్ కాకుంటే, 31వ రోజు ఆటోమేటిక్ గా, మ్యుటేషన్ అవుతుందని తెలిపారు.. భూ భారతిలో భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. రికార్డుల సవరణలు చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే భూమిని సర్వే చేయించి మ్యాప్ తో సహా పట్టా పాస్ బుక్ లో ఎక్కించే విధంగా భూ భారతిలో ఉందని తెలిపారు. రైతుల భూముల సర్వే గురించి ప్రతి రెవిన్యూ విలేజ్ కి నలుగురు లైసెన్స్ కలిగిన సర్వేయర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించనుందని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూముల వివరాలన్నింటినీ ఆ గ్రామ పరిధిలో ప్రదర్శించడం జరుగుతుందని, ఎవరైనా ఆ జాబితాను పరిశీలించిన తర్వాత సవరణ అవసరం ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.. శివన్నగూడెం నియోజకవర్గం పునరావాస కేంద్రాల లబ్ధిదారులకు చింతపల్లిలోనే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇస్తామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ శ్రీనివాస్, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు పలువురు మాట్లాడారు.. ఈ కార్యక్రమానికి మాల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అలివేలు ,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ,ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు..

# సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన ఎస్ ఐ సతీష్....!



జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవపట్నంలో పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహనకల్పించారు గొల్లపల్లి ఎస్సై సిహెచ్ ,సతీష్, మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకుఅలవాటు పడకూడదని, ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం కమలేష్, గడ్డం రమేష్ ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



క్రైమ్ మిర్రర్, నాంపల్లి: భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు భూ భారతి మంచి అవకాశం అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూ భారతి చట్టం- 2025 పై రైతులకు కల్పిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా గురువారం ఆమె నల్గొండ జిల్లా, నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధరణి లో గుర్తించిన లోపాలన్నింటిని భూ భారతి ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. జూన్ 2 నుండి భూ భారతి చట్టం అందుబాటులోకి వస్తుందని, రైతులు వారి భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకొనేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ధరణి లో వీఆర్వో వ్యవస్థను తీసివేయడం జరిగిందని, దీనివల్ల ఇబ్బందులు ఏర్పడగా, తిరిగి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రతి గ్రామానికి ఒక గ్రామ పాలన అధికారిని నియమించనున్నదని తెలిపారు. జిల్లాలో 33 మండలాలు ఉండగా, 12 మంది సర్వేయర్లు మాత్రమే ఉన్నారని, ఎవరైనా భూములను అన్యాక్రాంతం చేసిన లేదా వివాదాలు ఏర్పడినప్పుడు సర్వే నిర్వహించేందుకు సర్వేయర్ల కొరత ఉందని, ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే లైసెన్స్ సర్వేయర్లను నియమించి సర్వే సమస్యలను తీర్చనున్నట్లు ఆమె తెలిపారు. సాదా బైనామా, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు గతంలో సిసిఎల్ఏ కు అవకాశం ఉండేదని, కానీ ఇప్పుడు భూ భారతిలో సరిచేసే అధికారం ఆర్డీవో కు ఉందని, అలాగే పొరపాట్లు, తప్పులు సరి చేసే అవకాశం 90 శాతం తహసిల్దార్ తోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతులకు రుణాలు అవసరం అయితే బ్యాంకులో భూమి కాగితాలు, ఇతర డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ ఆన్లైన్లో నమోదైన వివరాల ఆధారంగా రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాంపల్లి మండలంలో ఆర్ ఐ కొరతను దృష్టిలో ఉంచుకొని ఒక ఆర్ఐ ని నియమించడం జరిగిందని వెల్లడించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గట్టుపల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, అధికారులు రైతులకు న్యాయం చేసే దిశగా కృషి చేయాలని కోరారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ భూ భారతి, ధరణి మధ్య ఉన్న తేడాలు, ప్రయోజనాలను వివరించారు .ఈ సందర్భంగా తహసిల్దార్ దేవాసింగ్ రైతులకు భూములకు సంబంధించిన సమస్యలను భూభారతి చట్టంలోని సెక్షన్లు ఇతర అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్య క్రమంలో మండల ప్రత్యేక అధికారి, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏ డి శ్రీనివాస్, ఎంపీడీవో రామకృష్ణ శర్మ, తదితరులు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం హీర్లవాగుతండాకు చెందిన లబ్ధిదారురాలు విస్లవత్ జయకు వారి ఇంటి దగ్గరికి వెళ్లి 60.000 వేల రూపాయల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ నీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ నాయకులతో కలిసి గురువారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు. పరిగి నియోజక వర్గంలోనీ ప్రజలకు ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చిన పరిగి ఎంఎల్ఏ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్ళి అట్టి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కుల్కచర్ల పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య**



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: రైతులు పండించిన ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని అమ్ముకోవాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కనకం మొగులయ్య సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని అంతారం పుట్టపాడు గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను గురువారం నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరు కాలాలు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోలుసని.భీంరెడ్డి,కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ కోఆప్షన్ మెంబర్ జలీల్, మాజీ వైస్ ఎంపీపీ రాజశేఖర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల.జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దగ్గుల సురేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భారత్ కుమార్ రెడ్డి, కావాలి తిరుపత్తయ్య, బక్కని శ్రీనివాస్ రంగయ్య,శంకరయ్య, ప్రాథమిక సహకార సంఘం బ్యాంక్ సీఈవో బి.బక్కరెడ్డి,స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉగ్ర కాల్పుల్లో మరణించిన పర్యాటకులకు నివాళులు

మునుగోడు క్రైమ్ మిర్రర్: కాశ్మీరు లో ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన పర్యాటకులకు మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డివైఎఫ్ఐ, సిపిఎం ,సిఐటియు కమిటీల ఆధ్వర్యంలో మృతులకు నివాళి అర్పించారు..కాశ్మీర్ లో పర్యాటకుల మీద జరిగిన ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండించారు.మరణించిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు..



## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పిన్చిన సీపీఎం

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: కాశ్మీర్లో ఉగ్రదాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం రాష్ట్ర కమిట్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం సీపీఎం ఆధ్వర్యంలో ప్రాణాలు కోల్పోయిన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కాశ్మీర్ కు యాత్రికులుగా వెళ్ళిన అమాయక ప్రజలను ప్రాణాలు తీసుకున్నారని వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఆయూబ్, సీఐటీయూ నాయకులు గుణగంటి రాంచంద్రు, వేణు, వల్లపు దాసు మాధవరావు ఉన్నారు.




# భూభారతి చట్టం తీసుకురావడం సంతోషకరం

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



చండూరు, క్రైమ్ మిర్రర్: రైతుల మేలు కోసం రాష్ట్రప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం సంతోషమని శాసనమండలి సభ్యుడు నెల్లికంటి అన్నారు. చండూరులో గురువారం నిర్వహించిన అహోన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో సాగుకాలం లేదని, పిఓబిలో భూములను నిషేధం లో ఉంచితే ఆ సమస్య పరిష్కారం కోసం హైదరాబాదులోని సిసిఎల్ఏ కి వెళ్లాల్సి వచ్చేదని, ఇది రైతులకు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయమని, అలాగే ఒక సర్వే నంబర్లో ఏదైనా వివాదం వస్తే సర్వేనెంబర్ మొత్తాన్ని పి ఓ బి లో పెట్టేవారని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు నూతనంగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అందరితో చర్చించి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ భూ భారతి చట్టం వల్ల 90 శాతం సమస్యలు తహసిల్దార్ వద్ద పరిష్కారం అవుతాయని అన్నారు. రైతులు, ప్రజలు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మునుగోడు వంటి వెనుకబడిన ప్రాంతంలో శివన్న గూడెం రిజర్వాయర్ ఉన్నప్పటికీ గత ప్రభుత్వం డిపిఆర్ చేపట్టలేదని, ప్రస్తుత ప్రభుత్వం 1800 కోట్ల రూపాయలతో ఏదుల నుండి నీళ్ళు తెచ్చే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు వస్తే రైతులకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది అన్నారు. ఇంకా మరికొన్ని ప్రాజెక్టులు వచ్చేలా సాగునీటి కోసం కృషి చేస్తామన్నారు. అయితే ఇటీవల కాలంలో చండూర్ ప్రాంతానికి ఫార్మా కంపెనీలు వస్తున్నాయని, ఫార్మా కంపెనీల ఏర్పాటు వల్ల కాలుష్యం ఏర్పడి రైతులు ఈ ప్రాంతాన్ని వదిలేసి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని, అందువల్ల ఇక్కడ ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గతంలో ధరణిలో కొన్ని భూములు పిఓబి లో ఉండేవని, పిఓబి లో ఉన్న భూముల సమస్యల పరిష్కారానికి సిసిఎల్ఏ వరకు వెళ్లాల్సి వచ్చేదని, 14 నెలల తర్వాత ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కు పిఓపి క్లియరెన్స్ అధికారం ఇచ్చినప్పటికీ ఎంతోమంది రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఒక్కోసారి సర్వే నంబర్ మొత్తం పిఓబిలో ఉండిపోయేదని, సబ్ డివిజన్ సమస్యలు వచ్చిన సర్వే నంబర్ మొత్తం పిఓబి లో ఉండేదని తెలిపారు .వీటన్నిటికీ భూ భారతిలో వెసులుబాటు ఉందన్నారు .అలాగే లే ఔట్లకు సంబంధించి పరిష్కారం, సాదా బైనామాలు పరిష్కారం కూడా భూ భారతిలో ఆర్డీవోకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీల విషయంలో ఎంజాయ్ మెంట్ సర్వే ద్వారా మోకా మీద ఉన్న వారిని నిర్ధారించి రైతులకు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందని అన్నారు. రైతులు వారికి పొలానికి సంబంధించిన అన్ని రికార్డులు కలిగి ఉండాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉండే భూముల సమస్యలను సైతం భూ భారతిలో పరిష్కరించేందుకు అవకాశం ఉందన్నారు.అలాగే రికార్డులను సవరించే వేసులు బాటు భూ భారతిలో ఉందని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ఆయా మండలాలలో గ్రామంలో భూముల వివరాలన్నింటిని అందరికీ ప్రదర్శించే విధంగా గ్రామపంచాయతీలో నోటీసు బోర్డులో ఉంచడం జరుగుతుందని, వీటిని ఎవరైనా చూసుకోవచ్చు అని చెప్పారు. నూటికి నూరు శాతం రైతులకు మేలు చేకూర్చే భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ ధరణి, భూ భారతి చట్టానికి గల తేడాలను, వ్యత్యాసాలను వివరించారు.అంతకుముందు తహసిల్దార్ దశరథ్ భూ భారతి చట్టంలోని విభాగాలు, లాభాలు, ప్రయోజనాలపై అవగాహన సదస్సుకు హాజరైన రైతులు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు. కార్యక్రమాలలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా, చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో సాగుకాలం లేదని, పిఓబిలో భూములను నిషేధం లో ఉంచితే ఆ సమస్య పరిష్కారం కోసం హైదరాబాదులోని సిసిఎల్ఏ కి వెళ్లాల్సి వచ్చేదని, ఇది రైతులకు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయమని, అలాగే ఒక సర్వే నంబర్లో ఏదైనా వివాదం వస్తే సర్వేనెంబర్ మొత్తాన్ని పి ఓ బి లో పెట్టేవారని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు నూతనంగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అందరితో చర్చించి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ భూ భారతి చట్టం వల్ల 90 శాతం సమస్యలు తహసిల్దార్ వద్ద పరిష్కారం అవుతాయని అన్నారు. రైతులు, ప్రజలు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మునుగోడు వంటి వెనుకబడిన ప్రాంతంలో శివన్న గూడెం రిజర్వాయర్ ఉన్నప్పటికీ గత ప్రభుత్వం డిపిఆర్ చేపట్టలేదని, ప్రస్తుత ప్రభుత్వం 1800 కోట్ల రూపాయలతో ఏదుల నుండి నీళ్ళు తెచ్చే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు వస్తే రైతులకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది అన్నారు. ఇంకా మరికొన్ని ప్రాజెక్టులు వచ్చేలా సాగునీటి కోసం కృషి చేస్తామన్నారు. అయితే ఇటీవల కాలంలో చండూర్ ప్రాంతానికి ఫార్మా కంపెనీలు వస్తున్నాయని, ఫార్మా కంపెనీల ఏర్పాటు వల్ల కాలుష్యం ఏర్పడి రైతులు ఈ ప్రాంతాన్ని వదిలేసి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని, అందువల్ల ఇక్కడ ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గతంలో ధరణిలో కొన్ని భూములు పిఓబి లో ఉండేవని, పిఓబి లో ఉన్న భూముల సమస్యల పరిష్కారానికి సిసిఎల్ఏ వరకు వెళ్లాల్సి వచ్చేదని, 14 నెలల తర్వాత ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కు పిఓపి క్లియరెన్స్ అధికారం ఇచ్చినప్పటికీ ఎంతోమంది రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఒక్కోసారి సర్వే నంబర్ మొత్తం పిఓబిలో ఉండిపోయేదని, సబ్ డివిజన్ సమస్యలు వచ్చిన సర్వే నంబర్ మొత్తం పిఓబి లో ఉండేదని తెలిపారు .వీటన్నిటికీ భూ భారతిలో వెసులుబాటు ఉందన్నారు .అలాగే లే ఔట్లకు సంబంధించి పరిష్కారం, సాదా బైనామాలు పరిష్కారం కూడా భూ భారతిలో ఆర్డీవోకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీల విషయంలో ఎంజాయ్ మెంట్ సర్వే ద్వారా మోకా మీద ఉన్న వారిని నిర్ధారించి రైతులకు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందని అన్నారు. రైతులు వారికి పొలానికి సంబంధించిన అన్ని రికార్డులు కలిగి ఉండాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉండే భూముల సమస్యలను సైతం భూ భారతిలో పరిష్కరించేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే రికార్డులను సవరించే వేసులు బాటు భూ భారతిలో ఉందని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ఆయా మండలాలలో గ్రామంలో భూముల. వివరాలన్నింటిని అందరికీ ప్రదర్శించే విధంగా గ్రామపంచాయతీలో నోటీసు బోర్డులో ఉంచడం జరుగుతుందని, వీటిని ఎవరైనా చూసుకోవచ్చు అని చెప్పారు. నూటికి నూరు శాతం రైతులకు మేలు చేకూర్చే భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ ధరణి, భూ భారతి చట్టానికి గల తేడాలను, వ్యత్యాసాలను వివరించారు.అంతకుముందు తహసిల్దార్ దశరథ్ భూ భారతి చట్టంలోని విభాగాలు, లాభాలు, ప్రయోజనాలపై అవగాహన సదస్సుకు హాజరైన రైతులు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.



## పార్టీల సభనా లేక ప్రభుత్వ సభనా..

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):– గత ప్రభుత్వంలో ఎన్నో విధాలుగా ప్రజలు సతమతమైన, ధరణి చెర ఉన్న సమస్యలు, నేడు భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, ప్రజల సమస్యలు తీరేలా ప్రభుత్వం భూ భారతిని తీసుకువచ్చిందని నిపుణులు అనుకొస్తున్నారు.. ఈ నేపథ్యంలో మర్రిగూడ మండలంలో ప్రభుత్వ అధికారులు చేపట్టిన భూభారతి అవగాహన సదస్సులో అధికారులతో పాటు, ఆయా పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కొంతమంది పార్టీ వ్యక్తులు వేదికలపై కూర్చోవటం, ప్రసంగించటంపై సర్వత్రా విమర్శలకు దారి తీస్తుంది.. వారి ప్రసంగాలతో ఆ మీటింగ్ మొత్తం పార్టీ మీటింగ్ మాదిరిగా మారిందంటున్నారు మండల వాసులు.. అధికారులు మాత్రమే కూర్చునే ఆ వేదికపై, పలు పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ముందు వరుసలో కూర్చోవటంతో, పలు పార్టీ నాయకులు ఈ విధానాన్ని తప్పుబట్టారు.. గత ప్రభుత్వంలో నాయకులు చేసిన తీరును ఎన్నో సార్లు విమర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రస్తుతం వారి బాటలోనే నడవటంపై అనేక విమర్శలకు దారి తీస్తుంది.. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలతో ఏర్పాటు చేసిన ఈ వేదికపై పలు పార్టీ నాయకుల హంగామా చర్చనీయాంశంగా మారింది.. పార్టీ ఫ్లెక్సీ లలో నేతల ఫోటో లు మిస్ చెయ్యటం కాంగ్రెస్ పార్టీలో కుంపటిగా మారింది

## ఏఐవైఎఫ్ మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ

### ఏఐవైఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

### జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి వెంకటేష్



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా, యాదాద్రి పట్టణ కేంద్రంలో ఈనెల 29న జరిగే అఖిల భారత యువజన సమాఖ్య రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి వెంకటేష్ అన్నారు. గురువారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి వెంకటేశ్ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ జిల్లా మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కొండూరి వెంకటేష్ మాట్లాడుతూ.. యాదాద్రి జిల్లాలోని అన్ని మండలాల నుండి దాదాపు 300 మందికి పైగా ప్రతినిధులు ఈనెల 29న జరగబోయే మహాసభలలో పాల్గొంటున్నారని తెలిపారు. యాదాద్రి పట్టణ కేంద్రంలో మహాసభల ప్రదర్శన ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో యువకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నేటి యువతరం ప్రగతిశీల, అభ్యుదయ భావాలు, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామ్య ఆలోచనలు పెంపొందించుకోవటానికి ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గుండెబోయిన భాస్కర్, బత్తుల సాయి తేజ, దాసరి మనోహర్, ఎన్ రాగవ్, బి వేణు, యు సాయి లు గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉగ్రమూఖల దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: జమ్మూ కాశ్మీర్ పహాల్గాంలో ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బంగారు గడ్డ నుండి కోవత్తులతో నిరసనను వ్యక్తం చేస్తూ ముస్లిం, మైనారిటీ సోదరులు అమరులకు మద్దతుగా పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు, అలాగే దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో మతం ముసుగులో దాడి చేయడం కరెక్ట్ కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, షాదీఖానా చైర్మన్ కరీం, వహీద్, భాయ్, కమురు, చాంద్ పాషా, అజ్జు, సయ్యద్ ఖదీర్, ఖదీర్ షేక్, ఇమామ్ కమ్రుద్దీన్, ఖలీల్, రహీం, సయ్యద్ అలీ, సమీర్, హర్షద్, తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.




# ఓపెన్ పదో తరగతి పరీక్షల్లో ఛీటింగ్ కలకలం

- పోలీసులకు అప్పగించిన నకిలీ అభ్యర్థి
- జడ్పీ బాలికల పాఠశాలలో పరీక్ష కేంద్రంలో చోటుచేసుకున్న సంఘటన
- గువ్వా శ్రీనివాస్ బదులు ఎ. శ్రీనివాస్ పరీక్ష రాయడం అధికారుల దృష్టికి
- ఇన్విజిలేటర్, సూపరింటెండెంట్‌పై శాఖపర చర్యలకు సిఫార్సు
- డిఇఓ, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ తనిఖీలు ముమ్మరం




**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని ఓపెన్ పదో తరగతి పరీక్షల్లో ఒకరి బదులు మరొకరు పరీక్ష రాసిన ఘటన కలకలం రేపింది. ఈ సంఘటనపై మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్. హరిబాబు సమక్షంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు.మండల విద్యాధికారి (ఎంఇఓ) ఎల్. బాలునాయక్ గురువారం తహసీల్దార్ ఛాంబర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ నెల 20 నుంచి మిర్యాలగూడలోని బకాల్వాడ జెడ్పీ హైస్కూల్, జెడ్పీ బాలికల హైస్కూల్, ఉన్నత పాఠశాల, సెయింట్ మేరీ స్కూల్‌లలో ఓపెన్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయన్నారు. డిఇఓ బిక్షపతి, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్లతో కలిసి పరీక్షా కేంద్రాలను తరచూ తనిఖీ చేసినట్టు తెలిపారు.అయితే గురువారం జెడ్పీ బాలికల హైస్కూల్ పరీక్షా కేంద్రంలో గువ్వా శ్రీనివాస్ బదులు ఎ. శ్రీనివాస్ అనే వ్యక్తి పరీక్ష రాస్తున్నాడన్న సమాచారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కు అందింది. వెంటనే తహసీల్దార్ హరిబాబుతో కలిసి అక్కడికి వెళ్లి విచారించగా, మోసం నిజమని నిర్ధారణయ్యింది. దీంతో ఎ. శ్రీనివాస్‌ను పట్టుకుని వన్ టౌన్ పోలీసులకు అప్పగించినట్టు ఎంఇఓ తెలిపారు.ఈ ఘటనపై చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్, ఇన్విజిలేటర్‌లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారికి సిఫార్సు చేసినట్టు తెలిపారు. పరీక్షల పర్యవేక్షణ మరింత కఠినంగా ఉండేలా చర్యలు చేపట్టినట్టు వివరించారు.

# నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు

## మరోమారు ప్రధాని మోడీతో భేటీ

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోమారు శుక్రవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని సీఎం చంద్రబాబు కలవనున్నారు. శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు ప్రధానితో చంద్రబాబు భేటీ అవనున్నారు. మే 2వ తేదీన ఏపీలో ప్రధాని మోదీ పర్యటించనున్న సమయంలో చంద్రబాబు భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో ఏపీ పర్యటనకు సంబంధించిన విషయాల గురించి సీఎం చంద్రబాబు చర్చించనున్నారు. ఏపీ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను మే2న ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఏపీకి మోదీని సీఎం చంద్రబాబు ఆహ్వానించనున్నారు. అమరావతి, ఏపీకి సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. రాత్రికి ఢిల్లీలోనే సీఎం చంద్రబాబు బస చేస్తారు. శనివారం ఉదయం సీఎం చంద్రబాబు ఢిల్లీ నుంచి బయలుదేరి విశాఖపట్నానికి చేరుకుంటారు. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం జిల్లా పర్యటనకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు.



# కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత సెర్చ్

## ఎదురు కాల్పుల్లో జవాన్ మృతి

**శ్రీనగర్,(క్రైమ్ మిర్రర్):** జమ్మూ కాశ్మీర్‌లోని ఉధంపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. గురువారం ఉదయం భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో జవాను మరణించాడు. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. జిల్లాలోని దూదు-బసంత్‌గఢ్ ప్రాంతంలో కాల్పులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందడంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. దట్టమైన అడవి ప్రాంతం కావడంతో ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భద్రతా బలగాలు తీవ్రంగా శ్రమిస్తున్నారని.. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు బలగాలు సెర్చ్ ఆపరేషన్ ముమ్మరం చేశారు.

# యూఎస్ పర్యటన రద్దు చేసుకుని వచ్చిన రాహుల్



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ సభ్యుడు రాహుల్ గాంధీ అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. గురువారం ఉదయం న్యూఢిల్లీలో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ- (సిడబ్ల్యూసి) సమావేశానికి రాహుల్ గాంధీ చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ అమెరికా పర్యటన రద్దు సంబంధించిన ప్రకటనను ఎక్స్ లో పోస్ట్ చేశారు. మంగళవారం జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో కనీసం 26 మంది మరణించారు. ముఖ్యంగా, పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సౌదీ అరేబియా పర్యటనను, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు.





# అమరావతిలో చురుకుగా ప్రధాని సభ ఏర్పాట్లు

## మరోమారు అధికారులతో కలసి పరిశీలించిన మంత్రి

## ప్రధాని రాకతో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ మే2వ తేదీన రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని ఏర్పాట్లకు సంబంధించి ఎలాంటి లోటు పాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. గురువారం సభ ఏర్పాటు చేసే వేదికను మంత్రి నారాయణ, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. అమరావతి రాజధాని పనులు పునః ప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతారని తెలిపారు. మే 2వ తేదీన మోదీ రాకకు ఏర్పాట్లు- చేస్తున్నామని చెప్పారు. ప్రధాని పర్యటన సందర్భంగా 8 రోడ్డులను పోలీస్ అధికారులు గుర్తించారని.. ఎక్కడ ట్రాఫిక్ జామ్ నెలకొనకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ అన్నారు. ప్రధాని సభ కోసం వచ్చే వారు వాహనాలు పార్కింగ్ చేయడానికి 11 ప్రాంతాలను గుర్తించామని మంత్రి నారాయణ తెలిపారు. వైసీపీ హయాంలో గత ఐదు సంవత్సరాలు అమరావతి రైతులు ఇబ్బంది పడ్డారని చెప్పారు. కనీసం ముగ్గురు, నలుగురు అమరావతి రైతులను పిలిచి సన్మానించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించారని అన్నారు. ప్రధాని కేవలం గంటన్నర మాత్రమే అమరావతి పర్యటన కోసం సమయం ఇచ్చారని తెలిపారు. ప్రధాని మోదీ భద్రత దృష్ట్యా పటిష్ట చర్యలు చేపడుతున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. అదనపు ల్యాండ్ పూలింగ్ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్నామని మంత్రి నారాయణ చెప్పారు. ప్రజలు ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరిస్తే చేస్తామని.. లేకపోతే భూసేకరణ విషయంపై ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. హైదరాబాద్‌లో గతంలో ఒక ఎయిర్‌పోర్ట్ ఉండేదని... అయినా శంషాబాద్ నిర్మించారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ఇప్పుడు రెండో ఎయిర్‌పోర్ట్ లేకపోతే పదిశాతం విమానాలు కూడా దిగేవి కావని అన్నారు. రానున్న 100 సంవత్సరాలను దృష్టిలో పెట్టు-కొని సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణాన్ని ఏర్పాటు- చేస్తున్నారని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి లాంటిదే

## కాశ్మీర్ పహల్గాం దాడిని పోల్చిన పెంటగాన్ మాజీ అధికారి

**వాషింగ్టన్,(క్రైమ్ మిర్రర్):** పహల్గామ్ ఉగ్ర దాడిని అక్టోబర్ 7, 2023న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన మారణహోమంతో అమెరికా పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ పోల్చారు. ఆనాడు ఇజ్రాయెల్ ప్రతీకారం తీర్చుకుందని.. అలాగే పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. ఐఎస్ఐతో సహా దాని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేయాలని సూచించారు. పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ రెచ్చగొట్టడం వల్లే పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిందని తెలిపారు. దివంగత ఒసామా బిన్ లాడెన్‌కు అసిమ్ మునీర్‌కు పెద్ద తేడా లేదన్నారు. లాడెన్ గృహలో దాక్కుంటే.. అసిమ్ రాజగృహంలో ఉంటున్నాడని చెప్పారు. ఇద్దరికీ పెద్ద తేడా లేదని పేర్కొన్నారు. అక్టోబర్ 7న యూదులకు వ్యతిరేకంగా దాడి చేశారని.. ఇప్పుడు పహల్గామ్‌లో హిందువులకు వ్యతిరేకంగా దాడి చేశారని రూబిన్ గుర్తుచేశారు. అప్పటికీ.. ఇప్పటికీ పెద్ద తేడా లేదని.. ఇజ్రాయెల్‌పై జరిగినట్లుగానే.. భారత్‌పై జరిగిందని పేర్కొన్నారు. హమాస్‌పై ఐడీఎఫ్ దళాలు ఎలా దాడి శాయో.. ఇప్పుడే అదే మాదిరిగా భారత్ కూడా చేయాల్సిందేనన్నారు. ఐఎస్ఐను పూర్తిగా భారత్ నాశనం చేయాలని కోరారు. హహల్గామ్‌లో మంగళవారం జరిగిన మారణహోమంలో మొత్తం 28 మంది చనిపోగా.. 60 మందికి పైగా గాయపడ్డారు. మృతదేహాలను అధికారులు స్వస్థలాలకు తరలించారు. ఉగ్రవాదులు ఆర్మీ దుస్తుల్లో రావడంతో పర్యాటకులు గుర్తించలేకపోయారు. దీంతోనే భారీ నష్టం జరిగిపోయింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి ఘటన ను భారత్ సహా యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోంది. అప్పుడు అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనలో ఉన్నప్పుడు కశ్మీర్‌లో ఇలాంటి దాడే జరిగింది. మళ్లీ ఇప్పుడు అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటిస్తుండగా పహల్గాంలో ముష్కరులు నరమేధానికి పాల్పడ్డారు. ఈ దాడిపై పాక్ స్పందిస్తూ తమకు సంబంధం లేదని, స్థానికులే ఈ ఘోరానికి పాల్పడ్డారని నిందిస్తోంది. ఇలాంటి నాటకాలు ఎన్ని ఆడినా.. ఆ దేశ వక్ర బుద్ధి ఎలాంటిదో అందరికీ తెలుసు. పహల్గాం దాడికి మనం చేయాల్సింది ఒక్కటే..! పాక్ ను ఉగ్రవాద ప్రేరేపిత దేశంగా, మునీర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించాలని మైఖేల్ రూబిన్ అన్నారు. పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం తర్వాతే ఈ దాడి జరగడంతో వేళ్లన్నీ ఆయనవైపే చూపిస్తున్నాయి. అసీం మునీర్‌కు.. భారత్‌పై తీవ్రమైన ద్వేషంతో ఉంటాడన్న పేరుంది. ఆయన ప్రకటనలూ ఉగ్ర దాడికి పురిగొల్పేలానే ఉంటాయి.

# గ్రామాలు స్వయం ప్రతిపత్తి సాధించాలి



పల్లెల అభివృద్ధి ఎంతో కీలకం అని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులు వాటికే ఖర్చు చేయాలని చెప్పానని.. అలాగే అమలు చేస్తున్నానని అన్నారు. ఈ విషయంలో తనకు సహాయ సహకారాలు అందిస్తున్న శశిభూషణ్, కృష్ణ తేజ , ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సభ గురువారం అమరావతి లోని సికె కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధిని చూపిస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. గ్రామాల్లో రోడ్లు, మంచినీరు, మౌలిక వసతుల కల్పన వంటి పురోగతిని పవన్‌కు అధికారులు వివరించారు. అంతకుముందు కార్యక్రమంలో పహెల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ అందరూ మౌనం పాటించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పాటు- అయిన సందర్భంగా తాను పంచాయతీ రాజ్ శాఖను ఇష్టంగా ఎంచుకున్నానని చెప్పారు. నేడు గ్రామాల్లో రోడ్లు, నీరు, ఇతర మౌలిక వసతులు కల్పించడంలో కీలక పాత్ర వారిదేనన్నారు. ఈ అభివృద్ధి పనులకోసం నగలు తాకట్టు- పెట్టి పనులు చేశారని, నిధులు రావడంలో కొంత జాప్యం జరిగిందన్నారు. దీని వల్ల కాంట్రాక్టర్‌లకు బిల్లులు ఇవ్వలేక పోయామన్నారు. త్వరలో నిధులు వస్తాయని... అందరికీ బిల్లులు చెల్లిస్తామని పవన్ కళ్యాణ్ భరోసా ఇస్తున్నామన్నారు. పంచాయతీల వ్యవస్థ బలోపేతం చేయడం కోసం తొలుత అధ్యయనం చేశానని, సిఫార్సులు, డబ్బులు లేకుండా బదిలీ ఉండదనే అభిప్రాయం ఉందన్నారు. ఎవరూ పైరవీలు చేయవద్దని తన పేషీ నుంచి ఆదేశాలు స్పష్టంగా ఇచ్చానని చెప్పారు. ఈసారి అన్ని స్థాయిల్లో అవినీతి లేకుండా బదిలీలు జరిగాయన్నారు. తాను సమర్ధవంతంగా పని చేసే అధికారులను వెతికి పట్టు-కున్నానని, గతంలో నిర్లక్ష్యానికి గురి కాబడిన వారిని గుర్తించి ప్రతిభ ఆధారంగా పోస్టింగ్ ఇచ్చానని చెప్పారు. తనకు అనేక రూపాల్లో సిఫార్సులు వచ్చినా తాను నిబంధనల ప్రకారం వెళతానని చెప్పి అమలు చేశానన్నారు. కొన్ని గ్రామాలు వర్గ పోరు, కులాలపోరు వల్ల నష్టపోయాయని, కూటమికి చెందిన సర్పంచ్‌లు లేకపోయినా.. మేము ప్రజలకోసం ఆలోచన చేశామన్నారు. పంచాయతీ సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ, ఎంపిపిలకు ఇచ్చే మర్యాద, గౌరవం ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి నిధులు కూడా మళ్లించిందని, రూ. 1120 కోట్లు మన ప్రభుత్వం వచ్చాక పంచాయతీల అభివృద్ధికి వినియోగించామని పవన్ చెప్పారు. 100 నుంచి పది వేలు, 250 నుంచి 25 వేలు పంచాయతీల కు పెంచామన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీ అనే పదం వాడకూడదన్నారు. గ్రామాల అభివృద్ధికి

వాడే శ్రామికులు అంటే బాగుంటు-ందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కూడా దీనిపై ఆలోచన చేయాలని, నరేగా శ్రామికులు గానే ఇక నుంచి అందరూ పిలవాలని, ఉపాధి శ్రామికులకు వంద రోజుల పనికల్పించామన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేశామని, రూ. 10,690 కోట్లు- తొమ్మిది నెలల పాలనలో ఖర్చు చేసి గ్రామాలు అభివృద్ధి చేశామన్నారు. రూ. 1005 కోట్లతో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి చేశామన్నారు. ఏపీ అభివృద్ధిలో పంచాయతీ రాజ్ శాఖ పని తీరు చాలా కీలకమని, ఉద్యోగులు, సిబ్బందికి మేము ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో మోదీ, చంద్రబాబు నాయకత్వంలో మన ఎపి 24వ స్థానం నుంచి రెండో స్థానంలోకి వచ్చిందన్నారు. చిత్తశుద్ధితో పని చేస్తే మంచి ఫలితాలు ఉంటాయ నేందుకు ఇదే నిదర్శనమన్నారు. గ్రామాల్లో కలప మొక్కలు పెంచాలని నిర్ణయించామని, ఎపిలో నాలుగో వంతు ఉన్న దేశాల్లో కలప ప్రధాన ఆదాయ వనరుగా ఉందన్నారు. ఏపిలో కూడా కలప పెంచి ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలన్నారు.

# సంపద సృష్టి పేరుతో బోల్తా

## పతకాలు లేకున్నా..అప్పుల వృష్టి

## మాజీ ఆర్థికమంత్రి బుగ్గన ఎద్దేవా

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** సంపద సృష్టి తక్కువ.. అప్పులు ఎక్కువ.. అంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సెటైర్లు వేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి.. అప్పు.. సంపద పరిస్థితి ఏంటి..? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేంద్రంలో మద్దతు ఉందని చెప్పుకుంటున్నారు. కానీ, ఎటువంటి మార్పు లేదని ఆయన దుయ్యబట్టారు. అప్పు అంత ఉంది.. ఇంత ఉందని ఎవరు నోటికి ఏదోస్తే అది చెప్తున్నారు.. మట్కా లెక్కల మాదిరి అప్పు లెక్కలు మాట్లాడుతున్నారని ప్రజలు అంటున్నారన్నారని బుగ్గన అన్నారు. సంపదను సృష్టిస్తామని చెబుతుంటే అనుభవం గల నేతలని ప్రజలు వారిని నమ్మారని ఆయన పేర్కొన్నారు.

# కాశ్మీర్‌లో పర్యాటకంపై తీవ్ర దెబ్బ

## ఉగ్రదాడితో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులు

**శ్రీనగర్,(క్రైమ్ మిర్రర్):** పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. పహల్గాంలో పర్యాటక పరిశ్రమే స్థానికులకు బతుకుదెరువు. అక్కడి స్థానికుల్లో వివిధ దుకాణాల ద్వారా పర్యాటకులకు అవసరమైన వస్తువులను విక్రయిస్తూ కొందరు, హోటల్‌లు, రెస్టారెంట్‌ల ద్వారా పర్యాటకులకు భోజనం, బస సౌకర్యాలు కల్పిస్తూ మరి కొందరు జీవిస్తున్నారు.

# త్వరిగతన పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి -ఎస్పీ శరత్ చంద్ర పవార్

**అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పిడియస్ అక్రమ రవాణా లాంటి, వాటిపై ప్రత్యేక దృష్టి**

**గ్రామ పోలీసు అధికారులతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**






నల్లగొండ(క్రైమ్ మిర్రర్): జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో, పెండింగ్ లో కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరిగతంగా పరిష్కరిస్తూ, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు.. పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. ప్రతి అధికారికి సిసిటియన్ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు.. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని తెలిపారు.. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి, ప్రజలతో మమేకమవుతూ, నేర నియంత్రణకు కృషి చేయాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ, వాటి ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ, వారి ప్రజా రక్షణ ప్రధాన ధ్యేయంగా, నాణ్యమైన సత్వర సేవలు అందించాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని అధికారులకు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పిడియస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు.. ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, సిఐ లు యస్ఐ లు పాల్గొన్నారు..



## పోలీస్ శాఖకు సిఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.

## మోడీకి ఇజ్రాయిల్ ప్రధాని ఫోన్

**కాశ్మీర్ ఘటనపై సంపూర్ణ మద్దతు**

న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): ప్రధాని నరేంద్రమోడీకి, ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఫోన్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు- విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి గురువారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దాడికి పాల్పడిన టె-ర్రరిస్టుల్ని, వారి మద్దతుదారుల్ని న్యాయం ముందు నిలబెట్టాలనే భారతదేశ దృఢ సంకల్పానికి ఇజ్రాయిల్ మద్దతుగా నిలిచింది. జోర్డాన్ రాజు అబ్దుల్లా -2 కూడా ప్రధాని మోడీకి ఫోన్ చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, భారత దేశానికి మద్దతుగా ఉంటామని చెప్పారు. బుధవారం, భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరాటంలో సాంకేతికత, పద్ధతి మరియు నిఘా వంటి రంగాలలో భారతదేశానికి నిరంతర సహకారం ఉంటు-ందని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు, ఈ రోజు తెల్లవారుజామున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌కి ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి జీన్ నోయెల్ బారోట్ ఫోన్ చేసి, సంఘీభావం ప్రకటించారు.

## నేడు కాశ్మీర్‌కు ఆర్మీ చీఫ్

శ్రీనగర్ న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్): ఇండియన్ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం జమ్ము కశ్మీర్‌కు వెళుతున్నారు. పహల్గాంలో ఉగ్రమూకల దాడి తర్వాత శ్రీనగర్‌లో భద్రతా పరిస్థితులను స్వయంగా సమీక్షించాలని ఆయన నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. భారత్ కౌంటర్ ఆపరేషన్స్‌పై సీనియర్ మిలటరీ కమాండర్లతో ఆయన చర్చించనున్నారు. ఎల్ఓసీ దగ్గర తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా ఆయన చర్చిస్తారు. పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన నరమేధం ఘటన తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పర్యాటకులే లక్ష్యంగా జమ్మూకాశ్మీర్‌లో టెర్రరిస్టులు తెగబడ్డారు. ఆర్మీ యూనిఫాంలో వచ్చి, మతం అడిగి మరీ కాల్పులు జరిపారు. దొరికిన వాళ్లను దొరికినట్లు- పిట్టలను కాల్చినట్లు- కాల్చి చంపేశారు.

## హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు కలకలం రేపుతున్నాయి. ఏకకాలంలో ఏకంగా 13 మంది హవాలా ఆపరేటర్లపై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే పలువురుని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, గతంలోనూ దేశవ్యాప్తంగా హవాలా వ్యాపారులపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఢిల్లీ, జైపూర్, బెంగాల్, కోల్‌కతాలోనూ దాడులు చేశారు. తనిఖీల్లో భారీ మొత్తంలో హవాలా డబ్బుని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

# ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

**పహల్గామ్ దాడి హేయమైన చర్య**

**అఖిలపక్ష సమావేశం తీవ్రంగా ఖండన**

**భవిష్యత్‌లో మళ్లీ దాడులు జరక్కుండా చర్యలు**

**విపక్షాల సూచనకు ప్రభుత్వం అంగీకారం**



న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు- మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని అందరం ముక్తకంఠంతో ఖండించాం. కేంద్రం తీసుకునే ఏ చర్యకై-నా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాహుల్ గాంధీ తెలిపారు. కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం వెన్నంటే ఉన్నాం. ప్రధాని మోదీ వీలైనంత త్వరగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశామని టిఎంసి నేత సుదీప్ బందోపాధ్యాయ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పౌరులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్ని పార్టీల నేతలు ముక్తకంఠంతో ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో దేశ రాజకీయ వర్గాలన్నీ భద్రతా అంశంపై ఒక్కటై చర్చలకు సిద్ధమయ్యాయి. భవిష్యత్తులో ఇటు-వంటి దాడులు మరలా జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ఉగ్రదాడి జరిగిన తీరును వివరాయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ చర్యలను సమావేశంలో పాల్గొన్న నేతలకు తెలిపారు. దేశ భద్రత విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకటిగా ఉండాలని సమావేశం సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ సమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది. ఈ సమావేశంలో ఉగ్రదాడులను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి.

# కాశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ తీరు బాధాకరం

**భద్రతా వైఫల్యం పేరుతో రాజకీయ పాకులాట**

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిజెపి లక్ష్మణ్**

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఉగ్రదాడిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ భద్రతా వ్యవస్థ వైఫల్యాన్ని చూపించేందుకు ప్రయత్నిస్తూ రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాజాగా జరిగిన కాంగ్రెస్ నేతలు సమావేశంలో దాడి ఘటనను పొలిటికల్ ఈవెంట్‌లా మార్చే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. భద్రతా సమస్యపై అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు కాంగ్రెస్ పూనుకుంటోందని విమర్శించారు. కాగా, కాంగ్రెస్ పార్టీకి పాకిస్తాన్ పట్ల ఉన్న ప్రేమ కొత్తది కాదని, ఇప్పటికే మన రాష్ట్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు పాకిస్తాన్‌ను ప్రేమిస్తున్నారని అన్నారు. అలాంటి నేతలకు భారత భద్రతపై మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ నేతలు హిందువులపై దాడులను నెపంగా చూపించి 'సాఫ్రాన్ టెర్రరిజం' అంటూ మాట్లాడినవాళ్లే.. ఇప్పుడేమిటో 'ఇస్లామిక్ టెర్రరిజం', 'జిహాదీ టెర్రరిజం' అనే పదాలను ఉపయోగించేందుకు కూడా భయపడుతున్నారని విమర్శించారు. రాబర్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలు ఉగ్రవాదాన్ని సమర్థించేలా ఉన్నాయని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ అతని వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కావాల్సినప్పుడు మాట్లాడే బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంలో మాత్రం నోరు మెదపకపోవడమేమిటని ఆయన అన్నారు. మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తుందా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ లో చురుగ్గా ఉండే కేటీఆర్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్‌కు సహకరించారని అన్నారు. చివరగా కాంగ్రెస్ చౌకబారు రాజకీయాలు మానుకోవాలని, దేశ భద్రత వంటి సున్నిత అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.